తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
కరీంనగర్ - నిజామాబాద్
రాజన్న సిరిసిల్ల | కామారెడ్డి
పెద్దపల్లి | జగిత్యాల
గురువారం
01 అక్టోబర్ 2026
పేజీలు : 8

## సింగరేణిని అప్పుల ఊబిలోకి నెట్టేశారు

- కార్మికులకు జీతాలు ఇవ్వాలంటే బ్యాంకుల చుట్టూ తిరిగే దుస్థితి..
- ఓసీపీలన్నీ కాంట్రాక్టర్ల మయం..
- కార్మికులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలి..
- లాభాల వాటా ప్రకటించాలి..
- మల్కాజిగిరి ఎంపీ ఈటెల రాజేందర్..



**గోదావరిఖని, జనంసాక్షి :** సింగరేణి సంస్థను అప్పుల ఊబిలోకి నెట్టేశారని, ఒకప్పుడు వేలాది కోట్ల రూపాయల డిపాజిట్లతో కళకళలాడిన సంస్థ ప్రస్తుతం ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటోందని మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యుడు ఈటల రాజేందర్ ఆరోపించారు.సింగరేణి కార్మికులకు జీతాలు చెల్లించేందుకు కూడా బ్యాంకుల చుట్టూ తిరగాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఆయన వ్యాఖ్యానించారు. మంగళవారం పెద్దపల్లి జిల్లా రామగుండం నియోజక వర్గంలోని ఎన్టీపీసీ కృష్ణానగర్‌కు విచ్చేసిన ఈటల రాజేందర్‌కు స్థానిక బీజేపీ నాయకులు కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు.రామగుండం నియోజక వర్గ ఇంచార్జి ఓబీసీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షురాలు కందుల సంధ్యారాణి ఆధ్వర్యంలో కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని పుష్పగుచ్ఛాలతో ఆయనను సత్కరించారు. అనంతరం ప్రముఖ వ్యాపారవేత్త వేణుమలాని నివాసంలో అల్పాహార విందులో పాల్గొన్న ఈటల రాజేందర్, అక్కడ ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు.

**సింగరేణి పరిస్థితిపై తీవ్ర ఆందోళన..**

సింగరేణిలో పనిచేస్తున్న కార్మికులను యాజమాన్యం అనేక ఇబ్బందులకు గురిచేస్తోందని ఈటల రాజేందర్ ఆరోపించారు.ఓపెన్‌కాస్ట్ ప్రాజెక్టులు (ఓసీపీలు) కాంట్రాక్టర్ల మయంగా మారాయని విమర్శించారు.కార్మికుల సంక్షేమం,ఉద్యోగ భద్రత,సంస్థ ఆర్థిక పరిస్థితిపై ప్రభుత్వం తక్షణమే దృష్టి సారించాలని డిమాండ్ చేశారు.సింగరేణి సంస్థకు రావాల్సిన బకాయిలను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే చెల్లించాలని ఆయన కోరారు.కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు చేయడంతో పాటు లాభాల వాటాను ప్రకటించాలని డిమాండ్ చేశారు. సింగరేణి కార్మికుల ఆగ్రహానికి గురికాకముందే ప్రభుత్వం స్పందించి సమస్యలను పరిష్కరించాలని సూచించారు.

**కేసీఆర్ హామీలు అమలు కాలేదు:**

సింగరేణి కార్మికులకు గత ప్రభుత్వం అనేక హామీలు ఇచ్చి వాటిని పూర్తిస్థాయిలో అమలు చేయలేదని ఈటల రాజేందర్ విమర్శించారు. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం కూడా అధికారంలోకి వచ్చిన తర్వాత పాత పద్ధతినే కొనసాగిస్తోందని ఆరోపించారు.సింగరేణి ఆర్థిక పరిస్థితిపై వివిధ రాజకీయ పక్షాలు,కార్మిక సంఘాలు కూడా బకాయిలు, లాభాల వాటా, కార్మికుల సంక్షేమం వంటి అంశాలను ప్రస్తావిస్తున్నాయి.కరెంట్‌పై రైతుల్లో ఆందోళన:రాష్ట్రంలో రైతులకు 8 గంటల విద్యుత్ కూడా సక్రమంగా అందడం లేదని ఈటల రాజేందర్ ఆరోపించారు. నాణ్యమైన విద్యుత్ సరఫరా లేకపోవడంతో రైతుల మోటార్లు కాలిపోతున్నాయని అన్నారు. రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించే పరిస్థితిలో ప్రభుత్వం లేదని విమర్శించారు. అధికారంలోకి వచ్చిన తర్వాత పదవులను కాపాడుకోవడంపైనే దృష్టి పెడుతున్నారని ఆరోపించారు.

**రాజకీయాలు పక్కన పెట్టి రైతులకు సాగునీరు ఇవ్వాలి :**

రైతుల సమస్యలను రాజకీయ కోణంలో చూడకుండా పరిష్కరించాలని ఈటల రాజేందర్ సూచించారు. కాళేశ్వరం ప్రాజెక్టులో ఉన్న లోపాలను సరిచేసి, నీటిని ఎత్తిపోసి రైతాంగానికి సాగునీరు అందించాలని డిమాండ్ చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి మూడేళ్లు గడుస్తున్నా ఇచ్చిన హామీలను పూర్తిస్థాయిలో అమలు చేయలేదని ఆయన ఆరోపించారు.సింగరేణి, విద్యుత్, రైతుల సమస్యలపై ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.కార్యక్రమంలో జూలపాలి ప్రవీణ్ రావ్ మంగీలాల్ ,వోల్లాల సురేష్ బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు ముసుకుల భాస్కర్ రెడ్డి బీజేపీ లేబర్ సెల్ పెద్దపెల్లి జిల్లా కన్వీనర్ లితడగొండ నరసయ్య, సీనియర్ నాయకులు సులువ లక్ష్మీనర్సయ్య,

మిగతా 11లో



## జిల్లాకే ఆదర్శం సుల్తానాబాద్ సహకార సంఘం

### సర్వసభ్య సమావేశంలోసింగిల్ విండో చైర్మన్ శ్రీగిరి శ్రీనివాస్

**సుల్తానాబాద్,సెప్టెంబర్ 30(జనంసాక్షి) :** జిల్లాకే సుల్తానాబాద్ సహకార సంఘం ఆదర్శంగా నిలుస్తుందని సింగిల్ విండో చైర్మన్ శ్రీగిరి శ్రీనివాస్ అన్నారు. బుధవారం సింగిల్ విండో సర్వసభ్య సమావేశం చైర్మన్ శ్రీగిరి శ్రీనివాస్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా సీఈవో బూర్గు సంతోష్ నివేదిక చదివి వినిపించారు.అనంతరం సింగిల్ విండో చైర్మన్ శ్రీగిరి శ్రీనివాస్ మాట్లాడుతూ సుల్తానాబాద్ సహకార సంఘం ఇప్పటికే అన్ని రంగాల్లో ముందంజలో ఉందని స్పష్టం చేశారు. సంఘ పరిధిలోని రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నామని, రుణమాఫీ సన్న వడ్ల బోనస్ అత్యధికంగా ఈ సంఘం నుండి లబ్ధి పొందాలని తెలిపారు. రైతులకు ఎరువులు విత్తనాలు అందించి ఆదర్శంగా నిలుస్తున్నామని, స్వల్పకాలిక దీర్ఘకాలిక రుణాలు రైతులకు అందజేశామన్నారు.అంతేకాకుండా డివిడెంట్ రూపంలో లాభాలను సంఘ రైతులకు అందజేసిన ఘనత దక్కిందన్నారు. నూతనంగా పెట్రోల్ బంక్ నిర్మాణం చేసి, నడిపిస్తున్నట్లు,స్పష్టం చేశారు. అంతేకాకుండా సూపర్ మార్కెట్, గోదాముల నిర్వహణ, మినరల్ వాటర్ సప్లై చేస్తూ ఆదర్శంగా నిలుస్తున్నామన్నారు. సంఘ పరిధిలో రైతులకు వాహనాల రుణాలను కూడా మంజూరు చేశామన్నారు. ప్రభుత్వ విప్ పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు సహాయ సహకారంతో రానున్న రోజులలో సింగిల్ విండో ను మరింత అభివృద్ధి పథంలో నడిపిస్తామని శ్రీగిరి శ్రీనివాస్ స్పష్టం చేశారు. కార్యక్రమంలో సంఘ సీఈవో బూరుగు సంతోష్ డైరెక్టర్లు పన్నాల రామన్న, కూకట్ల ఓదెలు, ముద్దసాని సురేష్ రెడ్డి తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## అక్టోబర్ 1న అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవ వేడుకలు

### కలెక్టర్ కోయ శ్రీ హర్ష



**పెద్దపల్లి,సెప్టెంబర్ 30 (జనంసాక్షి) :** అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవాన్ని పురస్కరించుకొని అక్టోబర్ 1న గురువారం పెద్దపల్లి జిల్లా కలెక్టరేట్ కార్యాలయ సమావేశ మందిరం లో ఉదయం 10:00 గంటల నుండి అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవ వేడుకలు నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా పెద్దపల్లి జిల్లాలోని వయోవృద్ధులందరూ సకాలంలో కార్యక్రమానికి హాజరై, అధిక సంఖ్యలో పాల్గొని అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవ వేడుకలను విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ కోరారు.వయోవృద్ధుల సంక్షేమం,వారి హక్కులు, గౌరవప్రదమైన జీవనం పట్ల అవగాహన కల్పించే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జిల్లాలోని వయోవృద్ధులు ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన ఆ ప్రకటనల పేర్కొన్నారు.

## నిజాన్ని నిర్భయంగా రాయాలి.. నైతిక విలువలను కాపాడాలి

- జర్నలిస్టులు ప్రభుత్వానికి, ప్రజలకు వారధిగా పనిచేయాలి: కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 30 (జనంసాక్షి)** జర్నలిస్టులు నిజాన్ని నిర్భయంగా రాస్తూ, నైతిక విలువలను కాపాడుకోవాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ సూచించారు. ప్రభుత్వం, ప్రజలకు మధ్య జర్నలిస్టులు వారధిగా పనిచేస్తూ ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకురావాలని అన్నారు. బాన్సువాడలోని ఎస్ఆర్ఎన్‌కే డిగ్రీ కళాశాలలో తెలంగాణ మీడియా అకాడమీ ఆధ్వర్యంలో కామారెడ్డి జిల్లాలోని వివిధ నియోజకవర్గాలు, మండలాలకు చెందిన జర్నలిస్టులకు నిర్వహించిన రెండు రోజుల శిక్షణ తరగతులు బుధవారం ఘనంగా ముగిశాయి.ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ మాట్లాడుతూ.. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరేలా ప్రజలకు అవగాహన కల్పించడంలో మీడియా కీలక పాత్ర పోషించాలని అన్నారు. జిల్లాలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. జిల్లాలో సుమారు 500 మంది జర్నలిస్టులకు అక్రిడిటేషన్ కార్డులు జారీ చేసినట్లు తెలిపారు. తెలంగాణ మీడియా అకాడమీ ఆధ్వర్యంలో జర్నలిస్టులకు శిక్షణ ఇవ్వడం అభినందనీయమని, ఇలాంటి శిక్షణ ద్వారా క్రైమ్, సివిల్, రెవెన్యూ తదితర అంశాలపై జర్నలిస్టులకు మరింత అవగాహన, నైపుణ్యం పెరుగుతుందని అన్నారు. ముఖ్యంగా కృత్రిమ మేధ (ఏఐ) ద్వారా అందుతున్న సమాచారాన్ని ఒకటికి రెండుసార్లు పరిశీలించి, వాస్తవాలను నిర్ధారించుకున్న తర్వాతే వార్తలు రాయాలని సూచించారు.




తెలంగాణ మీడియా అకాడమి చైర్మన్ కె. శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ జర్నలిస్టులు నిజాన్ని నిర్భయంగా రాయాలని పిలుపునిచ్చారు. పత్రికలు, టీవీ ఛానళ్లు, డిజిటల్ మీడియా ద్వారా ప్రజలకు చేరే వార్తలు వాస్తవాధారంగా, సమాజానికి ఉపయోగపడేలా ఉండాలని అన్నారు. జర్నలిస్టులు కేవలం వార్తల ప్రచురణకే పరిమితం

వార్తా లోపలి పేజీలో

# శానిటేషన్ కార్మికులకు ప్రత్యేక ఉచిత వైద్య శిబిరం

## కార్మికుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ అవసరం: మున్సిపల్ చైర్‌పర్సన్ ఇప్ప ఉమారాణి శ్రీనివాస్

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 30 (జనంసాక్షి)**
పట్టణాన్ని ప్రతిరోజూ పరిశుభ్రంగా ఉంచడంలో కీలక పాత్ర పోషిస్తున్న పారిశుద్ధ్య కార్మికుల ఆరోగ్య పరిరక్షణకు ప్రత్యేక శ్రద్ధ అవసరమని మున్సిపల్ చైర్‌పర్సన్ ఇప్ప ఉమారాణి శ్రీనివాస్ అన్నారు. కామారెడ్డి జిల్లా కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయంలో శానిటేషన్ కార్మికుల కోసం ప్రత్యేక ఉచిత వైద్య శిబిరాన్ని బుధవారం నిర్వహించారు.
ఈ సందర్భంగా చైర్‌పర్సన్ మాట్లాడుతూ.. పారిశుద్ధ్య కార్మికులు ప్రతిరోజూ తమ ఆరోగ్యాన్ని సైతం లెక్కచేయకుండా పట్టణ పరిశుభ్రత కోసం సేవలందిస్తున్నారని పేర్కొన్నారు. వారి ఆరోగ్య పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షించడంతో పాటు అవసరమైన వైద్య సేవలు అందించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. వృత్తి పట్ల నిబద్ధతతో పనిచేయడంతో పాటు ప్రతి ఒక్కరూ తమ ఆరోగ్యంపై కూడా శ్రద్ధ వహించాలని సూచించారు.
పారిశుద్ధ్య కార్మికుల క్షేమం కోసం ఇలాంటి వైద్య శిబిరాలను నిర్వహించడం ద్వారా వారికి అవసరమైన వైద్య పరీక్షలు, ఆరోగ్య సూచనలు అందించేందుకు అవకాశం కలుగుతుందని తెలిపారు. కార్మికుల ఆరోగ్యం, సంక్షేమం పట్ల మున్సిపాలిటీ నిరంతరం దృష్టి సారిస్తుందని అన్నారు.
ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ కాసర్ల గోదావరి, మున్సిపల్ కమిషనర్ పర్వతాలు, డీఈ హనుమంతరావు, కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, మున్సిపల్ అధికారులు, సిబ్బంది, పారిశుద్ధ్య కార్మికులు తదితరులు పాల్గొన్నారు.









# నరేందర్ రెడ్డిని పరామర్శించిన ఎమ్మెల్యే

**రోడ్డు ప్రమాదంలో గాయపడిన నరేందర్ రెడ్డికి ఎమ్మెల్యే మదన్ మోహన్ పరామర్శ**
**విద్యుత్ షాక్‌తో మృతి చెందిన నాసిర్ కుటుంబానికి పరామర్శ**

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 30 (జనంసాక్షి)**
తాడ్వాయి మండలం చందాపూర్ గ్రామంలో ఎమ్మెల్యే మదన్ మోహన్ బుధవారం పర్యటించి పలువురు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తల కుటుంబాలను పరామర్శించారు. ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడిన చందాపూర్ గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు నరేందర్ రెడ్డిని ఎమ్మెల్యే పరామర్శించి, ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా చందాపూర్ గ్రామ మైనారిటీ సెల్ అధ్యక్షులు నాసిర్ విద్యుత్ షాక్‌కు గురై మృతి చెందిన విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే మదన్ మోహన్ వారి కుటుంబాన్ని పరామర్శించారు. కుటుంబ సభ్యులతో మాట్లాడి ఘటన వివరాలను తెలుసుకుని, నాసిర్ మృతి పట్ల తీవ్ర విచారం వ్యక్తం చేశారు. కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.



# ఉద్యోగులకు పదవీ విరమణ సహజం

## మిగిలిన శేష జీవితం ఆయురారోగ్యాలతో గడపాలి
## కమిషనర్ ఆఫ్ పోలీస్ సాయి చైతన్య

**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 30 జనం సాక్షి:**
ఉద్యోగులకు పదవి విరమణ సహజమని మిగిలిన శేష జీవితం కుటుంబ సభ్యులతో ఆయురారోగ్యాలు అష్టైశ్వర్యాలు కలిగి సంతోషంగా గడపాలని కమిషనర్ ఆఫ్ పోలీస్ సాయి చైతన్య కోరారు. బుధవారం పదవీ విరమణ పొందినా ఈ.లక్ష్మణ్ ఎ.ఎస్.ఐ మాక్లూర్ పోలీస్ స్టేషన్ నిజామాబాద్ ను ఆయన ఘనంగా సన్మానించారు. లక్ష్మణ్ తన సర్వీస్ మొత్తం 36 సంవత్సరాలు పూర్తి చేసుకొని పదవి విరమణ పొందినారన్నారు. ఆయన పదవి విరమణ వీడ్కోలు కార్యాక్రమం పోలీస్ కమిషనర్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. శాలువలతో సత్కరించి పదవి విరమణ శుభాకాంక్షలు సర్టిఫికేటు (జ్ఞాపికలతో) ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య మాట్లాడుతూ పోలీస్ శాఖలో ఎంతో పనివత్తిడితో విధులు నిర్వహించి ఎలాంటి రిమార్కు లేకుండా పదవి విరమణ చేయడం ఎంతో గొప్ప విషయమని, ప్రతీ ప్రభుత్వ ఉద్యోగికి పదవి విరమణ తప్పక ఉంటుందని,మీరు పోలీస్ డిపార్టుమెంటు కు చేసిన సేవలు ఎంతో ఘననీయమని పదవి విరమణ అనంతరము మీకు ఎలాంటి అవసరం వచ్చిన మీకు ఎల్లవేళల సహాయపడుతామని, మీరు మరియు మీ కుటుంబ సభ్యులు అయురారోగ్యాలతో ఉండాలని, మీ పిల్లల భవిష్యత్తు భాగుండాలని ఆకాంక్షించారు. ఈ వీడుకోలు సందర్భంగా అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్(ఏ.వో) ఏషియా బేగం, ఆఫీస్ సూపర్డెంట్లు , శంకర్, ఎ. జగతి , టి. వనమాల , స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ శ్రీధర్ రెడ్డి , రిజర్వు ఇన్స్పెక్టర్ లు (అడ్మిన్/వెల్ఫేర్ ) ధరణి కుమార్, ఎస్.శేఖర్ బాబు , (ఎం.టి.ఓ / హోంగార్డ్స్ ) మరియు పదవి విరమణ పొందిన వారి కుటుంబ సభ్యులు హాజరయ్యారు.

# రైతుల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యం

- ఆధునిక సాగు పద్ధతులతో అధిక దిగుబడులు సాధించాలి
- కిసాన్ మేళాలో రైతులకు ఆధునిక సాగుపై అవగాహన
- రైతు బాగుంటేనే గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతం
- జిల్లా స్థాయి కిసాన్ మేళాలో ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్



**కామారెడ్డి జిల్లా ప్రతినిధిసెప్టెంబర్ 30 (జనం సాక్షి)**
రైతుల సంక్షేమం, వ్యవసాయ రంగ అభివృద్ధే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ అన్నారు. కామారెడ్డి పట్టణంలోని కళాభారతిలో తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో, ఆత్మ సౌజన్యంతో నిర్వహించిన జిల్లా స్థాయి కిసాన్ మేళా?2026 కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.
ఈ సందర్భంగా రైతులను ఉద్దేశించి మహమ్మద్ అలీ షబ్బీర్ మాట్లాడుతూ.. వ్యవసాయ రంగంలో వస్తున్న ఆధునిక మార్పులను రైతులు అందిపుచ్చుకోవాలని సూచించారు. తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడులు సాధించే ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకోవాలని కోరారు. రైతులకు అవసరమైన సాంకేతిక పరిజ్ఞానం, ఆధునిక వ్యవసాయ పద్ధతులు, నూతన సాగు విధానాలపై అవగాహన కల్పించడంలో కిసాన్ మేళాలు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని తెలిపారు. ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ వ్యవసాయ సంక్షేమ పథకాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. విత్తనాలు, ఎరువులు, సాగు సాంకేతికత, పంటల సాగులో శాస్త్రీయ పద్ధతులపై వ్యవసాయ శాఖ అధికారులు రైతులకు నిరంతరం అందుబాటులో ఉండాలని ఆదేశించారు. రైతు బాగుంటేనే గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతం అవుతుందని షబ్బీర్ అలీ పేర్కొన్నారు. వ్యవసాయ రంగం అభివృద్ధి చెందితే రాష్ట్ర ప్రగతి మరింత వేగవంతమవుతుందని అన్నారు. కామారెడ్డి జిల్లాలో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను ఎప్పటికప్పుడు అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. అధికారులు క్షేత్రస్థాయిలో రైతుల సమస్యలను తెలుసుకుని, వాటి పరిష్కారానికి చొరవ చూపాలని సూచించారు.



ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్, మున్సిపల్ చైర్‌పర్సన్ ఇప్ప ఉమారాణి శ్రీనివాస్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు ఐరేని సందీప్ కుమార్, మార్కెట్ కమిటీ చైర్మన్ లక్ష్మి రాజగౌడ్, సొసైటీ చైర్మన్లు ఇంద్రకరణ్, సుధాకర్, శ్రీనివాస్, అనంత్ రెడ్డి, జాయింట్ కలెక్టర్ విక్టర్, జిల్లా వ్యవసాయ అధికారి మోహన్ రెడ్డి, ట్రైనీ ఐఏఎస్ రవి తేజతో పాటు వ్యవసాయ శాఖ అధికారులు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ యువమోర్చా జిల్లా కార్యదర్శిగా భూస రాజు

**సిరికొండ సెప్టెంబర్ 30(జనం సాక్షి ) :**
తూంపల్లి గ్రామానికి చెందిన భూస రాజు ను భారతీయ జనతా పార్టీ యువమోర్చా జిల్లా కార్యదర్శిగా నియమించారు. బీజేపీ బలోపేతానికి కృషి చేస్తూ, పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటున్న భూస రాజుకు జిల్లా స్థాయిలో బాధ్యతలు అప్పగించడంపై సిరికొండ మండలానికి చెందిన పలువురు బీజేపీ నాయకులు, కార్యకర్తలు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా భూస రాజు మాట్లాడుతూ తనకు అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తూ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానన్నారు. ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడుతూ, వాటి పరిష్కారం కోసం ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువచ్చేలా పనిచేస్తానని తెలిపారు. యువతను పార్టీ కార్యక్రమాల్లో భాగస్వాములను చేస్తూ ప్రజా సమస్యల పరిష్కారానికి తనవంతు కృషి చేస్తానన్నారు. తనపై నమ్మకంతో ఈ బాధ్యత అప్పగించిన నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్, బీజేపీ జిల్లా అధ్యక్షుడు దినేష్ పటేల్ కులాచారికి భూస రాజు కృతజ్ఞతలు తెలిపారు.



# రూరల్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం వద్ద రైతుల నిరసన



**నిజామాబాద్/సిరికొండ (జనంసాక్షి):** రైతుల హామీల అమలుకు డిమాండ్ చేస్తూ కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో చేపట్టిన పోరాటంలో భాగంగా రైతులు నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే రేకులపల్లి భూపతిరెడ్డి క్యాంప్ కార్యాలయానికి వెళ్లారు. అయితే రైతులను కార్యాలయంలోకి అనుమతించకుండా పోలీసులు అడ్డుకున్నారని కిసాన్ మోర్చా నాయకులు తెలిపారు. దీంతో రైతులు అక్కడే నిరసన చేపట్టి, ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయ గేటు వద్దే వినతిపత్రాన్ని అందజేసి వెనుదిరిగారు. రైతులకు ఇచ్చిన హామీలు, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారెంటీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. రైతుల సమస్యల పరిష్కారం కోసం తమ పోరాటం కొనసాగుతుందని కిసాన్ మోర్చా నాయకులు పేర్కొన్నారు.

# జర్నలిస్ట్ పై దురుసుగా ప్రవర్తించిన డాక్టర్ పై చర్యలు తీసుకోవాలి

## దాడుల కమిటీ జిల్లా కన్వీనర్ శ్రీరాం రవీందర్



**గంగాధర సెప్టెంబర్ 30( జనంసాక్షి ):** వార్త కవరేజీ కోసం ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వెళ్లిన సీనియర్ జర్నలిస్ట్ చిందం రాజమౌళి పై దురుసుగా ప్రవర్తించిన గంగాధర ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ పై తగు చర్యలు తీసుకోవాలని టియుడబ్ల్యూజె ,ఐజేయు,దాడుల కమిటీ జిల్లా కన్వీనర్ శ్రీరాం రవీందర్ డిమాండ్ చేశారు.బుధవారం మండల కేంద్రంలో మండల ప్రెస్ క్లబ్ అత్యవసర సమావేశంలో ఆయన మాట్లాడుతూ జర్నలిస్టులపై దాడులు చేసిన వారిపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలన్నారు మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వచ్చే రోగులు పడుతున్న ఇబ్బందులపై వార్త కవరేజీ కోసం వెళ్ళి పోటోలు తీస్తున్న జర్నలిస్టును నిన్ను ఇక్కడికి ఎవరు రమ్మన్నారు పోటోలు ఎందుకు తీస్తున్నావు ఇక్కడి నుండి వెళ్లాలి లేకుంటే మెడ పట్టి గెంటేస్తాం అంటూ దురుసుగా ప్రవర్తించిన డాక్టర్ సౌమ్య పై జిల్లా వైద్యాధికారి విచారణ జరిపి తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.లేకుంటే టియుడబ్ల్యూజే, ఐజేయు ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో గంగాధర ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు జారతి రాజిరెడ్డి.ప్రధాన కార్యదర్శి బేతి గంగాధర్.ఉపాధ్యక్షులు మేడి ప్రసాద్.కట్ల మల్లేశం.కోశాధికారి చిప్ప వీర నర్సయ్య.గౌరవ అధ్యక్షుడు రాళ్లబండి జనార్దన్ రెడ్డి.ముఖ్య సలహాదారులు జనగనీ గోపాల్ రెడ్డి.చిందం రాజమౌళి.ముచ్చే రవి.జాయింట్ సెకరేటర్ ఎన్ తిరుపతి.సభ్యులు గంగాధర రాజేశం. బొల్లబత్తిని రంజిత్.జోగు లక్ష్మీరాజం సాగర్.టి శ్రీనివాస్.ఎస్ విజయ్.ఎన్ హరీష్.ఎ గణేష్.రవీందర్ నాథ్ ఠాగూర్.బి కుమార్.కే అరవింద్.ఏం మహేష్.ఎన్ తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## నిజాన్ని నిర్భయంగా రాయాలి.. నైతిక విలువలను కాపాడాలి

### జర్నలిస్టులు ప్రభుత్వానికి, ప్రజలకు వారధిగా పనిచేయాలి

### కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

కాకుండా ప్రజా సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లే వారధులుగా పనిచేయాలని సూచించారు.జర్నలిస్టులకు చట్టాలపై అవగాహన అవసరమని, ముఖ్యంగా సమాచార హక్కు చట్టం (ఆర్టీఐ)ను సమర్థవంతంగా వినియోగించుకోవాలని తెలిపారు. ఏఐ, సోషల్ మీడియా విస్తరిస్తున్న ప్రస్తుత పరిస్థితుల్లో జర్నలిజంలో అనేక మార్పులు చోటుచేసుకుంటున్నాయని అన్నారు. రెండు రోజుల శిక్షణలో తొమ్మిది మంది సీనియర్ జర్నలిస్టులు, ఎడిటర్లు వార్తా సేకరణ, వార్తా రచన, జర్నలిజంలో నైతిక విలువలు, చట్టపరమైన అంశాలు, డిజిటల్ మీడియా, ఏఐ తదితర అంశాలపై జర్నలిస్టులకు శిక్షణ అందించారు. శిక్షణలో పాల్గొన్న జర్నలిస్టులకు ముగింపు కార్యక్రమంలో సర్టిఫికెట్లను అందజేశారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్, ఇన్చార్జి డీపీఆర్వో ఎన్.వై. గిరి, మీడియా అకాడమీ కార్యదర్శి నాగులపల్లి వెంకటేశ్వరరావు, ౹జచిఏ-ఎఏజ జిల్లా అధ్యక్షుడు రజనీకాంత్, మేనేజర్ శైలేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సీఎం పర్యటన నేపథ్యంలో బీఆర్ఎస్ నాయకుల ముందస్తు అరెస్ట్



**ఇల్లంతకుంట, సెప్టెంబర్ 30 (జనంసాక్షి):** సిరిసిల్ల జిల్లా కేంద్రంలో సీఎం రేవంత్‌రెడ్డి పర్యటన నేపథ్యంలో ఇల్లంతకుంట మండలానికి చెందిన పలువురు బీఆర్ఎస్ నాయకులు, సామాజిక ఉద్యమకారుడు సావనపల్లి రాకేష్‌ను పోలీసులు ముందస్తుగా అరెస్ట్ చేశారు.అక్రమ అరెస్టులతో ప్రభుత్వం తమను అణిచివేయాలని చూస్తే సహించేది లేదని బీఆర్ఎస్ నాయకులు పేర్కొన్నారు. అరెస్టైన వారిలో గొట్టపర్తి పరశురాములు, రాగిటి రమేష్, పట్నం శ్రీనివాస్, ఎంద్ర చందన్, గుంటి మధు, రాకేష్, రడం ప్రవీణ్, పట్నం శీను, గొట్టపర్తి ఆంజనేయులు, ఇమ్రాన్ తదితరులు ఉన్నారు.




## చలో సిరిసిల్లకు తరలిన జగిత్యాల కాంగ్రెస్ శ్రేణులు

### 120కి పైగా బస్సులు.. 150కి పైగా కార్లలో తరలింపు

### జెండా ఊపి ర్యాలీని ప్రారంభించిన ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్

**జగిత్యాల బ్యూరో సెప్టెంబర్ 30(జనంసాక్షి)**

సీఎం రేవంత్ రెడ్డి సిరిసిల్ల పర్యటన సందర్భంగా నిర్వహిస్తున్న కార్యక్రమానికి జగిత్యాల నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు భారీగా తరలివెళ్లారు. బుధవారం జగిత్యాల పట్టణంలోని పద్మనాయక కళ్యాణ మండపం నుంచి ఏర్పాటు చేసిన ర్యాలీని ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ జెండా ఊపి ప్రారంభించారు.నియోజకవర్గంలోని వివిధ మండలాలు, గ్రామాలు, పట్టణ ప్రాంతాల నుంచి కాంగ్రెస్ శ్రేణులు పెద్ద సంఖ్యలో తరలి వచ్చారు. 120కి పైగా బస్సులు, 150కి పైగా కార్లలో నాయకులు, కార్యకర్తలు సిరిసిల్లకు బయలుదేరారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు జగిత్యాల నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ శ్రేణులు భారీగా తరలివెళ్తున్నట్లు తెలిపారు. పెద్ద సంఖ్యలో తరలివచ్చిన నాయకులు, కార్యకర్తలు, అభిమానులకు అభినందనలు తెలిపారు.కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, ముఖ్య నాయకులు, మండల, పట్టణ అధ్యక్షులు, అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రైతులకు 24 గంటల నాణ్యమైన విద్యుత్ అందించాలి : భూమల్ల అనిల్ కుమార్

ఇల్లంతకుంట, సెప్టెంబర్ 30 (జనంసాక్షి): రైతులకు 24 గంటల పాటు నాణ్యమైన, నిరంతర విద్యుత్ సరఫరా చేయాలని డిమాండ్ చేస్తూ బీజేపీ ఇల్లంతకుంట మండల శాఖ ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. మండల అధ్యక్షులు భూమల్ల అనిల్ కుమార్ ఆధ్వర్యంలో ఎన్‌పీడీసీఎల్ సహాయ ఇంజనీర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా అనిల్ కుమార్ మాట్లాడుతూ తక్కువ వర్షపాతం, ఎల్-నినో ప్రభావంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారని, ప్రస్తుతం వరి పంట పొట్ట దశలో ఉన్నందున విద్యుత్ కోతల వల్ల పంటలకు నష్టం వాటిల్లే అవకాశం ఉందన్నారు. ఎన్నికల సమయంలో 24 గంటల నిరంతర విద్యుత్ హామీ ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం, ప్రస్తుతం విద్యుత్ కోతలతో రైతులను ఇబ్బందులకు గురిచేస్తోందని విమర్శించారు. విద్యుత్ సరఫరాలో అంతరాయాలు లేకుండా తక్షణ చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ మెంబర్ బత్తిని సాయ గౌడ్, మండల ప్రధాన కార్యదర్శి కరికె నవీన్, ఉపాధ్యక్షులు చింతలపల్లి తిరుపతిరెడ్డి, కార్యదర్శి బొల్లం రామ్ సాగర్, కోశాధికారి పిల్లి గోపాల్, గడ్డం కొండల్ రెడ్డి, గజగోని శంకర్రావు తదితరులు పాల్గొన్నారు.



## మోడల్ స్కూల్ సమస్యలను కేంద్ర మంత్రి బండి సంజయ్ దృష్టికి

**ఇల్లంతకుంట, సెప్టెంబర్ 30 (జనంసాక్షి):**

ఇల్లంతకుంట మండలం రహీంఖాన్‌పేట మోడల్ స్కూల్ లోని సమస్యలపై బీజేపీ నాయకులు అనిల్, బత్తిని స్వామి ఆధ్వర్యంలో కేంద్ర మంత్రి బండి సంజయ్‌ను కలిసి మోడల్ స్కూల్ సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు.మోడల్ స్కూల్‌లో లైటింగ్ సౌకర్యం లేకపోవడంతో లేడీస్ హాస్టల్‌లో ఉంటున్న విద్యార్థినులు రాత్రివేళల్లో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, పాములు, తేళ్ల భయం ఉందని పాఠశాల ప్రిన్సిపాల్ డాక్టర్ అంజయ్య వివరించారు. లైటింగ్‌తో పాటు అవసరమైన మౌలిక సదుపాయాల కోసం నిధులు మంజూరు చేసి సమస్యలను పరిష్కరించాలని కేంద్ర మంత్రిని కోరారు.సమస్యలను కేంద్ర మంత్రి దృష్టికి తీసుకెళ్లిన అనిల్, బత్తిని స్వామి గౌడ్‌కు ప్రిన్సిపాల్ డాక్టర్ అంజయ్య ధన్యవాదాలు తెలిపారు.

## పౌల హక్కుల దినోత్సవం

**ముస్తాబాద్ సెప్టెంబర్ 30 (జనం సాక్షి)**

ముస్తాబాద్ మండలం ఆవునూర్ గ్రామం లో పౌర హక్కుల దినోత్సవం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సంఘం లో జరపడం జరిగిందిదీనికి డిప్యూటీ తహసిల్దార్ అపర్ణ అధ్యక్షతన సర్పంచ్ నక్కదాసరి రవీందర్ జిపిఓ శ్రీనివాస్, గ్రామ పంచాయతీ కార్యదర్శి మల్లికార్జున, అంబేద్కర్ సంఘం అధ్యక్షులు నేరెళ్ళ స్వామి, బిజెపి మండల అధ్యక్షులు సౌల్ల క్రాంతి కుమార్, వార్డు మెంబర్ లు స్వామి, శ్రీకాంత్, రమేష్, బాలయ్య సంఘ సభ్యులు శ్రావణ్, సింహాద్రి , రాజేష్, రాజయ్య తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా డిప్యూటీ తహసిల్దార్ అపర్ణ మాట్లాడుతూ సమాజంలో అంటరానితనం అసమానతలు ఉండకూడదని రాజ్యాంగం హక్కులను అందరికి సమానంగా ఇచ్చిందని హెచ్చు తగ్గులు కుల మత బేధాలు ఉండకూడదని అలా ఎవరైనా వేరు చేసినట్లయితే నేరుగా అధికారులకు పిర్యాదు చేస్తే అట్టి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటారని తెలియజేశారు.



## సాలూర లింగాయత్ సమాజ్

### కుల సంఘానికి ప్రజా ప్రభుత్వం అండ

బోధన్, సెప్టెంబర్ 30 ( జనంసాక్షి ) :

బోధన్ మండలం సాలూర గ్రామ లింగాయత్ సమాజ్ కుల సంఘ భవనానికి కాంపౌండ్ వాల్ నిర్మాణం కోసం బోధన్ ఎమ్మెల్యే ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి రూ. 5 లక్షల నిధులను మంజూరు చేశారు. ఈ మేరకు నిధుల మంజూరు ప్రొసీడింగ్ లెటర్ ను బుధవారం రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య సలహాదారు, బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి చేతుల మీదుగా అందించారు. కుల సంఘాల అభివృద్ధికి, వారి ఆత్మగౌరవానికి ప్రజా ప్రభుత్వం ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని ఈ సందర్భంగా ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో సాలూరు గ్రామ పెద్దలు ఇల్తేపు శంకర్, అల్లె రమేష్, సమాజ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## నరేంద్ర మోదీ పాలన 25 సంవత్సరాలు సందర్భంగా పౌష్టికాహారం పంపిణీ

**మల్యాల సెప్టెంబర్ 30 (జనం సాక్షి)**

ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రజా పరిపాలన 25 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా బిజెపి మహిళా మోర్చా అధ్యక్షురాలు కటకం లత ఆధ్వర్యంలో తక్కలపల్లి గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రాన్ని సందర్శించి చిన్న పిల్లలు,గర్భిణీ స్త్రీలకు అందుతున్న పోషకాహారం మరియు వారి బాగోగుల గురించి అడిగి తెలుసుకున్నారు.బిజెపి మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు అంగన్‌వాడీ ఉత్సవాల ఇంచార్జ్ నిర్మలా దేవి ముఖ్య అతిథిగా అంగన్‌వాడీ కేంద్రాన్ని పరిశీలించారు.ప్రధాని నరేంద్ర మోదీ అంగన్‌వాడీ కేంద్రాలను బలోపేతం చేయడానికి విశేషంగా కృషి చేస్తున్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో బిజెపి బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు బింగి వేణు,మండల అధ్యక్షుడు గాజుల మల్లేశం, తక్కలపల్లి సర్పంచ్ చీకట్ల లత,ఉప సర్పంచ్లు కందుల వినోద్,కుక్కర్ మల్లేష్ యాదవ్,ప్రధాన కార్యదర్శి పొన్నం సాయికుమార్, నులుగొండ సురేష్,కిసాన్ మోర్చా మండల అధ్యక్షుడు సామ మైపాల్ రెడ్డి,ఎస్సి మూర్చ మండల అధ్యక్షుడు టైటాస్,పులి సంకీర్త్, భూసార మౌనిక్,బండారి రాజు,రాచర్ల రాములు, నాగరాజ్,చిర్ర రాజ్ కుమార్,సంకుర్తి వేణు, తదితరులు పాల్గొన్నారు.

## చిన్నకల్వల గ్రామ కమిటీ అధ్యక్షునిగా సదయ్య యాదవ్ ఎన్నిక



**సుల్తానాబాద్,సెప్టెంబర్ 30 (జనంసాక్షి) :** మండలంలోని చిన్నకల్వ గ్రామ అఖిల భారత యాదవ మహా సభ ఆధ్వర్యంలో చిన్నకల్వల నూతన కమిటీ ఎన్నుకున్నారు. అధ్యక్షునిగా అరకు టి సదయ్య యాదవ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా అఖిల భారత యాదవ్ మహా సభ జిల్లా ఉపాధ్యక్షులు చిట్టావేన సధయ్య, సర్పంచ్ అట్ల కుమార్, సుల్తానాబాద్ మండల్ అఖిల భారత యాదవ మహాసభ మండల అధ్యక్షులు ఫకీర్ యాదవ్, సోషల్ మీడియా మండల అధ్యక్షుడు పోలవేణి నరేష్ యాదవ్,ప్రధాన కార్యదర్శి అరకుటి రవి,తదితరులు పాల్గొన్నారు.

## రైతు,విద్యుత్ సమస్యల పరిష్కారంలో

# కాంగ్రెస్ ప్రభుత్వం వైఫల్యం

**- మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్**

**- సుగ్లాంపల్లి 132 కేవీ సబ్‌స్టేషన్ ఎదుట బీజేపీ ఆధ్వర్యంలో ధర్నా**



**సుల్తానాబాద్,సెప్టెంబర్ 30(జనంసాక్షి) :** భారతీయ జనతా పార్టీ రాష్ట్ర,జిల్లా శాఖల పిలుపు మేరకు రైతులు ఎదుర్కొంటున్న సమస్యలు, విద్యుత్ సమస్యల పరిష్కారం కోసం , మున్సిపల్ పరిధిలోని,సుగ్లాంపల్లి 132,కే వి సబ్‌స్టేషన్ ముందు బీజేపీ మండల అధ్యక్షులు కందుల శ్రీనివాస్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్, టీచర్స్ ఎమ్మెల్సీ మల్క కొమురయ్య, బీజేపీ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు కర్రె సంజీవ రెడ్డి తదితరులు హాజరయ్యారు.ఈ సందర్భంగా ఈటల రాజేందర్ మీడియాతో మాట్లాడుతూ, రైతులు ఎదుర్కొంటున్న సమస్యలు, విద్యుత్ సరఫరాలో ఇబ్బందులు, వ్యవసాయ రంగానికి సంబంధించిన సమస్యలపై మాట్లాడారు. రైతులకు అవసరమైన విద్యుత్‌ను నిరంతరాయంగా అందించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని పేర్కొన్నారు.ప్రస్తుత విద్యుత్ సమస్యలతో రైతులు ఇబ్బందులు పడుతున్నారని, వ్యవసాయానికి అవసరమైన విద్యుత్ సరఫరా విషయంలో ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రైతుల సమస్యలను పరిష్కరించడంతో పాటు విద్యుత్ సరఫరాను మెరుగుపరచాలని కోరారు.రైతుల సమస్యల పరిష్కారం కోసం భారతీయ జనతా పార్టీ ప్రజల తరఫున నిరంతరం పోరాటం చేస్తుందని నాయకులు తెలిపారు. పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు కర్రె సంజీవరెడ్డి మాట్లాడుతూ, హిందూ దేవుళ్ళ పైన సీఎం రేవంత్ రెడ్డి, చేసిన అనుచిత వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. ఇలాంటి మాటలు మరక్కసారి మాట్లాడితే హిందువులందరూ ఏకమై బయట తిరగనివ్వబోమని హెచ్చరించారు.అనంతరం ఎలక్ట్రిసిటీ డీఈ కి వినతిపత్రం అందజేశారు.ఈ ధర్నా కార్యక్రమంలో కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు కట్కూరి సత్యనారాయణ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు సౌదరి మహేందర్,కాసగోని నిర్మల,జిల్లా కార్యదర్శి శివంగారి సతీష్,యువ మోర్చ జిల్లా అధ్యక్షులు రామగిరి అఖిల్,మహిళ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి బండారి లత, మన్ కీ బాత్ జిల్లా కన్వీనర్ మిట్టపల్లి ప్రవీణ్ కుమార్, మండల ప్రధాన కార్యదర్శిలు కోట నాగేశ్వర్,కొల్లూరి సంతోష్,సేవా సంకల్ప్ అభియాన్ జిల్లా కన్వీనర్ ఊషణ అన్వేష్ యాదవ్,మాజీ మండల అధ్యక్షులు వేల్పుల రాజన్న పటేల్,కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు మెండే శంకరయ్య,యువ మోర్చ అధ్యక్షులు కొమ్మిడి రాజేందర్ రెడ్డి,మహిళ మోర్చా అధ్యక్షురాలు మల్క భాగ్యలక్ష్మి, బీజేపీ నాయకులు మాజీ సర్పంచ్ మేకల కార్తీక్ యాదవ్,సమ్మి రెడ్డి,పెర్క రమేష్,దాసరి వెంకటేష్,ఎర్రం సంతోష్ రెడ్డి,కొంగర అనిల్,గాజే భాస్కర్ రెడ్డి,ఆకుల లక్ష్మణ్,పొలం వేణు,వడ్లకొండ శశి,దాసరి పూర్ణచందర్,నేరెళ్ళ శ్రీనివాస్, సుబ్బని సురేష్, ఈర్ల ప్రశాంత్,కార్యకర్తలు, రైతులు తదితరులు పాల్గొన్నారు..





## రైతుల విద్యుత్ సమస్యల పరిష్కారం కోసం సుల్తానాబాద్ మున్సిపాలిటీ బిజెపి ఆధ్వర్యంలో విద్యుత్ సబ్ స్టేషన్ ముట్టడి

**సుల్తానాబాద్,సెప్టెంబర్ 30(జనంసాక్షి) :** భారతీయ జనతా పార్టీ రాష్ట్ర శాఖ జిల్లా శాఖ పిలుపు మేరకు మాజీ ఎమ్మెల్యే గుజ్జుల రామకృష్ణారెడ్డి ఆదేశాల మేరకు తెలంగాణలో రైతులు ఎదుర్కొంటున్న విద్యుత్ సమస్యలను ప్రభుత్వం విద్యుత్ అధికారుల దృష్టికి తీసుకెళ్లేందుకు సుల్తానాబాద్ మున్సిపాలిటీ బిజెపి అధ్యక్షులు కూకట్ల నాగరాజు అధ్యక్షతన విద్యుత్ సబ్‌స్టేషన్ ముట్టడి చేసి ధర్నా కార్యక్రమముతో నిరసన వ్యక్తం చేసి ఏ డీ,పసుల రామస్వామి ఏ ఈ కామని కిషోర్ కు,వినతి పత్రం అందజేశారు. ఈ,కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పెద్దపల్లి జిల్లా బిజెపి ప్రధాన కార్యదర్శి కడారి అశోక్ రావు,హాజరై,ఈసందర్భముగా కడారి అశోక్ రావు మాట్లాడుతూ, వ్యవసాయ రంగానికి విద్యుత్ ఎంతో కీలకమైన నేపథ్యంలో రైతులకు నిరంతర, నాణ్యమైన విద్యుత్ సరఫరా అందించాలని ఈసందర్భంగా డిమాండ్ చేయడం జరిగింది. విద్యుత్ సరఫరాలో అంతరాయాలు, తక్కువ వోల్టేజీ తదితర సమస్యల కారణంగా రైతులు ఇబ్బందులు పడుతున్నారని, వీటిని వెంటనే పరిష్కరించి వ్యవసాయానికి ఎలాంటి ఆటంకం కలగకుండా చర్యలు తీసుకోవాలనికోరారు. రైతులు పంటలు సాగు చేసుకునే సమయంలో విద్యుత్ సరఫరా సక్రమంగా లేకపోతే వ్యవసాయ మోటార్లు పని చేయక సాగునీటికి ఇబ్బందులు ఏర్పడే పరిస్థితి ఉంటుందని పేర్కొన్నారు. రైతుల సమస్యలను విద్యుత్ అధికారులు తక్షణమే పరిష్కరించి, వ్యవసాయానికి అవసరమైన విద్యుత్‌ను సక్రమంగా అందించాలని డిమాండ్ చేశారు. ఈ ధర్నా కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర, జిల్లా, మండల, పట్టణ బీజేపీ నాయకులు అయిన మాజీ సర్పంచ్ లంక శంకర్, జిల్లా కోశాధికారి కామని రాజేంద్రప్రసాద్,మాజీ మండల అధ్యక్షులు కొమ్ము తిరుపతి యాదవ్, మాజీ పట్టణ అధ్యక్షులు ఎల్లంకి రాజన్న, సీనియర్ నాయకులు నాగుల మల్యాల తిరుపతి, ఓబీసీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు చిట్టవేణి సదయ్య, పట్టణ ఉపాధ్యక్షులు పల్లె తిరుపతి, భూసారపు సంపత్, కార్యదర్శి పోచంపల్లి ఈశ్వర్ తదితరులు పాల్గొని విద్యుత్ సమస్యలపై తమ నిరసనను వ్యక్తం చేశారు. రైతుల హక్కులు, వారి సమస్యల పరిష్కారం కోసం భారతీయ జనతా పార్టీ నిరంతరం ప్రజల పక్షాన నిలబడుతుందని బిజెపి నాయకులు తెలిపారు. రైతులకు న్యాయం జరిగే వరకు సమస్యల పరిష్కారం కోసం పోరాటం కొనసాగిస్తామని ఈ సందర్భంగా బిజెపి నాయకులు స్పష్టం చేశారు.

## శ్రీవాణి జూనియర్ డిగ్రీ పీజీ కళాశాలలో సైబర్ నేరాలపై అవగాహన సదస్సు






**సుల్తానాబాద్,సెప్టెంబర్ 30(జనంసాక్షి) :** బుధవారం సుల్తానాబాద్ లోని శ్రీవాణి జూనియర్ డిగ్రీ పీజీ కళాశాలలో సైబర్ నేరాల పట్ల అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన సుల్తానాబాద్ తెలంగాణ గ్రామీణ బ్యాంక్ మేనేజర్ అశోక్ కుమార్ మాట్లాడుతూ,విద్యార్థులు సైబర్ నేరాల పట్ల అవగాహన కలిగి ఉండాలని తెలియజేస్తూ, విద్యార్థులు తమ కుటుంబ సభ్యులను బంధువుల కు సైబర్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. కళాశాల సెక్రటరి కరస్పాండెంట్ రేకులపల్లి శశాంక మాట్లాడుతూ, ప్రతి విద్యార్థి సైబర్ నేరాల పట్ల అప్రమత్తతతో ఉంటూ,తెలియని వారికి ఓటిపి,కార్డు వివరాలు తెలుపవద్దని సూచించారు.ఈ కార్యక్రమం శ్రీవాణి కళాశాలలో ఏర్పాటు చేసినందుకు తెలంగాణ గ్రామీణ బ్యాంక్ సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ బండారి కమలాకర్, బాలసాని శ్రీనివాస్,అధ్యాపక బృందం విద్యార్థిని,విద్యార్థులు పాల్గొన్నారు.

## డివైడర్ ఏర్పాటు పట్ల ప్రభుత్వ విప్ కు కృతజ్ఞతలు

**- ఉప సర్పంచ్ దాసరి సతీష్**



**సుల్తానాబాద్,సెప్టెంబర్ 30(జనంసాక్షి ):** మండలంలోని కోమండ్లపల్లి నుండి నీరుకుల్ల వరకు డివైడర్ ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ విజయరమణారావుకు విజ్ఞప్తి చేయగా వెంటనే స్పందించి మంజూరు చేసినందుకు ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే విజయరమణారావుకు నీరుకుల్ల ఉప సర్పంచ్ దాసరి సతీష్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## వంగల సంధ్య పై ఎస్సీ ఎస్టీ హత్య యత్నం కిడ్నాప్ కేసు నమోదు చేయాలి

**- ఎమ్మార్పీఎస్ దళిత సంఘాల డిమాండ్**



**సుల్తానాబాద్,సెప్టెంబర్ 30(జనంసాక్షి) :** సుల్తానాబాద్ పట్టణం పూసాల రోడ్డుకు చెందిన చిలుక ఉదయ్ పై జరిగిన దాడి కేసు లో వంగల సంధ్యను ఏ వన్ గా కేసు నమోదు చేయాలని,మిగతా దుండగులను వెంటనే అరెస్టు చేసి రిమాండ్ కు తరలించాలని ఎమ్మార్పీఎస్ జిల్లా ఇన్చార్జి చెన్నూరి శ్రీనివాస్ మాదిగ మాదిగ జాగృతి సంఘం జిల్లా అధ్యక్షులు ఎదుల్ల శంకర్, ధర్మ సమాజ్ పార్టీ జిల్లా నాయకులు ఆవునూరి సతీష్,ఎమ్మార్పీఎస్ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు అంబాల రాజేందర్ మాదిగ దళిత సంఘాల నేతలు న్యాతరి ప్రభాకర్,క్యాదాసి చంద్రమౌళి,సంకెనపల్లి లక్ష్మణ్, ఆరేపల్లి ఇలా రావు,తిప్పారపు దయాకర్, తిప్పారపు లక్ష్మణ్,ఆరేపల్లి రాకేష్ డిమాండ్ చేశారు.బుధవారం స్థానిక పద్మనాయక కళ్యాణ మండపంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ,చిలుక ఉదయ్ గత పది సంవత్సరాలుగా సుల్తానాబాద్ పట్టణంలోని నందిని కాన్ఫెక్షనరీ లో కూలీగా పనిచేస్తున్నాడని,అదే సమయంలో సంధ్య అనే మహిళ అదే షాపులో పనిచేస్తుండడం తో ఈనెల 25న సంధ్య, కావాలని పక్క ప్రణాళికతో,చిలుక ఉదయ్ కు ఫోన్ చేసి పండ్లు పట్టుకొని రావాలని తెలపడంతో, చిలుక ఉదయ్, పండ్లు తీసుకొని సంధ్య ఇంటికి వెళుతుండగా మార్గమధ్యంలో కొంతమంది కిరాయి గుండాలు చిలుక ఉదయ్ ను కిడ్నాప్ చేసి కారులో నీరుకుల్ల పరిసర ప్రాంతాలకు తీసుకువెళ్లి నగ్నంగా బట్టలూడదీసి కర్రలతో రాళ్లతో దాడి చేయడంతో చిలుక ఉదయ్ స్పృహ తప్పి పోయాడని,దాదాపు చిలుక ఉదయ్ ను మధ్యాహ్నం మూడు గంటల నుండి 8 గంటల వరకు దుండగులు మద్యం సేవిస్తూ దాడి చేశారని తెలిపారు.అదే సమయంలో దుండగులు ఇంకా కొంతమందిని పిలిపించి చంపే ప్రయత్నం చేయగా,సుల్తానాబాద్ పట్టణానికి చెందిన నందిని కాన్ఫెక్షనరీ ఓనర్ శ్రీనివాస్ మరో కిరాణం షాపు యజమాని శ్రీకాంత్ కు ఫోన్ చేసి పిలిపించుకున్నారని స్పష్టం చేశారు. శ్రీకాంత్ అనే వ్యక్తి చిలుక ఉదయ్ ను ఉదయ్ నివాసం ఉండే పూసాల రోడ్డు రోడ్డుపై వదిలేసి వెళ్లారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇట్టి దాడిలో దాదాపు పదిమంది పాల్గొనగా ముగ్గురు నిందితులను పోలీసులు అదుపులోకి తీసుకొని రిమాండ్ కు తరలించారని మిగతా వారిని ఎంతటి వారైనా గుర్తించి వెంటనే అరెస్టు చేసి వారిని రిమాండ్ కు తరలించాలని డిమాండ్ చేశారు. వంగలసంధ్య పథకం ప్రకారం ఉదయ్ ను కావాలని పథకం ప్రకారం చంపించేందుకు కుట్ర చేశారని ఆరోపించారు. వెంటనే పోలీస్ ఉన్నతాధికారులు విచారణ జరిపి వంగల సంధ్య పై కేసు నమోదు చేయాలని లేనియెడల ఎమ్మార్పీఎస్ మాదిగ జాగృతి దళిత సంఘాల ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలకు పూనుకుంటామని వారు స్పష్టం చేశారు. మిగతా దుండగులు ప్రజా ప్రతినిధుల అండదండలతో తప్పించుకు తిరుగుతున్నారని, తెలిపారు.బాధితుడు ఉదయ్ పై పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేయడం ఎంతవరకు సమంజసం అని వారు ప్రశ్నించారు. వెంటనే ఉదయ్ పై పెట్టిన అక్రమ కేసును వెంటనే ఉపసంహరించుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఇటీవల కాలంలో సుల్తానాబాద్ మండలంలో దళితులపై రోజురోజుకు దాడులు పెరిగిపోతున్నాయని ఇటీవల కాలంలోనే మద్దికుంట గ్రామానికి చెందిన తాండ్ర అక్షిత ను లైంగిక వేధింపులకు గురిచేసి హత్య చేశారని ఆరోపించారు.మండలంలోని మంచరామి గ్రామంలో అంబేద్కర్ విగ్రహ ఏర్పాటు సందర్భంగా, ఎస్సీ ఎస్టీ కేసు నమోదు అయితే నీరు గారి పోయిందన్నారు. ఇలా దళితులపై రోజురోజుకు దాడులు పెరిగిపోతున్న ప్రభుత్వం స్పందించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.ఇలాంటి దళితులపై జరిగే దాడులకు ప్రజాప్రతినిధులు మద్దతు పలిపితే రానున్న రోజులలో వారికి గుణపాఠం తప్పదని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో చిలుక రాజేశం, కన్నూరి ప్రభాకర్,క్యాదాసి రమేష్,శనిగరం రమేష్,ఆరేపల్లి కిరణ్,సది బాబు,ఎదుల్ల ప్రవీణ్,తదితరులు పాల్గొన్నారు.

## సీఎం సభతో రుద్రంగి మండల కేంద్రంలో టెన్షన్

## బీఆర్ఎస్, బీజేపీ, బీఎస్పీ నేతల ముందస్తు అరెస్ట్

రుద్రంగి, సెప్టెంబర్ 30 (జనం సాక్షి)

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సిరిసిల్ల పర్యటన, బహిరంగ సభ నేపథ్యంలో రాజన్న సిరిసిల్ల జిల్లా వ్యాప్తంగా పోలీసులు అర్ధరాత్రి నుంచే ముందస్తు అరెస్టులు చేపట్టారు. ఇందులో భాగంగా రుద్రంగి మండల కేంద్రంలో బీఆర్ఎస్, బీజేపీ, బీఎస్పీ నాయకులను పోలీసులు ముందస్తుగా అదుపులోకి తీసుకున్నారు.సీఎం పర్యటన సందర్భంగా ఎలాంటి నిరసనలు, నినాదాలు, ప్లకార్డుల ప్రదర్శన జరగకుండా పోలీసులు ముందస్తు చర్యలు చేపట్టారు. ఆరు గ్యారంటీలు, యూత్ డిక్లరేషన్, పెండింగ్ బిల్లులు, యూరియా, విద్యుత్, రైతు సమస్యలపై ప్రశ్నలు తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకున్నారు.రుద్రంగి మండల కేంద్రంలో అరెస్టు అయిన వారిలో దయ్యాల కమలాకర్, చెప్యాల గణేష్, సింగారపు గంగారెడ్డి, దయ్యాల ఉదయ్, ధర్మా ఎల్లయ్య తదితరులు ఉన్నారు. వీరిని తెల్లవారుజామునే ఇళ్ల వద్ద అదుపులోకి తీసుకుని పోలీస్ స్టేషన్‌కు తరలించినట్లు స్థానికులు తెలిపారు.ప్రశ్నించే గొంతుకలను అణచివేయడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని ప్రతిపక్ష నేతలు ఆరోపించారు. సీఎం సభ ముగిసే వరకు వారిని స్టేషన్‌లోనే ఉంచే అవకాశం ఉన్నట్లు సమాచారం.




## షానగర్‌లో పౌర హక్కుల దినోత్సవం

రామడుగు(జనంసాక్షి):

మండలంలోని షానగర్ గ్రామపంచాయతీ పరిధిలో మంగళవారం ఉదయం సర్పంచ్ గునుకొండ శైలజ అధ్యక్షతన పౌర హక్కుల దినోత్సవం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ పౌరులందరికీ రాజ్యాంగం ద్వారా సమాన హక్కులు కల్పించబడ్డాయని కుల మత వర్ణ ప్రాంత లింగ భేదాలు లేకుండా పౌరులందరూ సమానమన అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గునుకొండ అశోక్ కుమార్, సైన్ల నరసింగం, పంచాయతీ కార్యదర్శి మధుసూదన్, జిపిఓ బాపు దేవ్ ఉపసర్పంచ్ చిరుత అంజయ్య వార్డు సభ్యులు పర్లపెల్లి సురేష్, పెంటి శంకర్ కొత్త రమ్యకృష్ణ అనిల్, తదితరులు పాల్గొన్నారు

## రామడుగులో ఘనంగా పోషణ మాసం

రామడుగు(జనంసాక్షి):

రామడుగు మండల కేంద్రంలోని అంగన్వాడి సెంటర్ లో బుధవారం పోషణ మాసం కార్యక్రమాన్ని నిర్వహించారు. పలువురు గర్భిణీ స్త్రీలకు శ్రీమంతాలు బాలింతలకు అన్నప్రాసన కార్యక్రమాన్ని నిర్వహించినట్లు సిడిపిఓ నరసింహారాణి తెలియజేశారు. రామడుగు సర్పంచ్ మొయి జ్ మాట్లాడుతూ మూడు సంవత్సరాల నుండి ఐదు సంవత్సరాల వరకు పిల్లలను పంపించాలని తల్లులను కోరారు.అంగన్వాడి కేంద్రంలో పోషకాహారం ద్వారా గర్భిణీ స్త్రీలు బాలింతలు ఆరోగ్యం పరిపుష్టిగా ఉంటుందని అన్నారు ఈ కార్యక్రమంలో అంగన్వాడీ సూపర్వైజర్ టీచర్లు కార్యదర్శి అంగన్వాడి టీచర్ సుమతి తదితరులు పాల్గొన్నారు.

## జీపీ సిబ్బంది బాగుంటేనే ఊరు బాగుంటుంది

### - వెలిచాల సర్పంచ్ వీర్ల నర్సింగారావు

రామడుగు(జనంసాక్షి):

జీపీ సిబ్బంది బాగుంటేనే ఊరు బాగుంటుందని వెలిచాల సర్పంచ్ వీర్ల నర్సింగారావు అన్నారు. రామడుగు మండలం వెలిచాల గ్రామ పంచాయతీ సిబ్బందికి బుధవారం పీపీఈ కిట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామం అభివృద్ధి పథంలో నడవాలన్నా, ప్రజలకు ప్రాథమిక సౌకర్యాలు సకాలంలో అందాలన్నా జీపీ సిబ్బంది పాత్ర అత్యంత కీలకం అన్నారు. సఫాయి కార్మికులు ఆరోగ్యంగా, ఉత్సాహంగా పని చేసినప్పుడే వీధులు శుభ్రంగా ఉంటాయని, తద్వారా గ్రామం రోగాల బారిన పడకుండా ఉంటుందని పేర్కొన్నారు. పంపు ఆపరేటర్లు బాధ్యతాయుతంగా పనిచేస్తేనే ఊరి ప్రజలందరికీ సకాలంలో స్వచ్ఛమైన తాగునీరు అందుతుందని, పంచాయతీ కార్యదర్శి, ఇతర కార్యాలయ సిబ్బంది అందుబాటులో ఉండి, సమర్థవంతంగా పనిచేస్తేనే ప్రభుత్వ పథకాలు ప్రజలకు వేగంగా చేరి పరోక్షంగా ఊరి సమగ్రంగా అభివృద్ధి చెందుతుందన్నారు. సంక్షేమ పథకాలు, నిధులు ఎన్ని ఉన్నప్పటికీ, వాటిని క్షేత్రస్థాయిలో అమలు చేసే జీపీ సిబ్బంది బాగున్నప్పుడే ఏ గ్రామమైనా ఆదర్శ గ్రామంగా మారుతుందన్నారు. అనంతరం జీపీ సిబ్బందికి ఎండీ జనరల్ ఫిజీషియన్ తో వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఎల్లమ్మల వసంత, వార్డు మెంబర్లు పాల్గొన్నారు.



## ఇంటిగ్రేటెడ్ జిల్లా కార్యాలయ సముదాయం

## ప్రారంభోత్సవ సీఎం కు ఘన స్వాగతం

### రాష్ట్ర - జిల్లా - ఉద్యోగ జేఏసీ నాయకులు

కరీంనగర్ బ్యూరో, సెప్టెంబర్ 30 (జనంసాక్షి) :

కరీంనగర్ జిల్లాకు నూతన పరిపాలనా కేంద్రంగా రూపుదిద్దుకున్న ఇంటిగ్రేటెడ్ జిల్లా కార్యాలయ సముదాయం ప్రారంభోత్సవానికి విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి కి కరీంనగర్ జిల్లా ఉద్యోగ జేఏసీ ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలికారు. రాష్ట్ర ఉద్యోగ జేఏసీ చైర్మన్ మారం జగదీశ్వర్ ఆధ్వర్యంలో, కరీంనగర్ జిల్లా ఉద్యోగ జేఏసీ చైర్మన్ దారం శ్రీనివాస్ రెడ్డి, కన్వీనర్ మడిపల్లి కాళీ చరణ్ గౌడ్ ఆధ్వర్యంలో కరీంనగర్ జిల్లా ఉద్యోగులు ముఖ్యమంత్రిని కలిసి శాలువాతో సత్కరించి, జ్ఞాపికను అందజేసి ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఉద్యోగ జేఏసీ నాయకులు మాట్లాడుతూ, కరీంనగర్ జిల్లాకు ఆధునిక పరిపాలనా సౌకర్యాలను అందుబాటులోకి తీసుకువచ్చే విధంగా నిర్మించిన ఐడిఓసి ప్రారంభోత్సవం జిల్లా పరిపాలనా చరిత్రలో ఒక ముఖ్యమైన ఘట్టమని పేర్కొన్నారు. అనంతరం గౌరవ జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా, ఉద్యోగ జేఏసీ రాష్ట్ర చైర్మన్ మారం జగదీశ్వర్, జిల్లా చైర్మన్ దారం శ్రీనివాస్ రెడ్డి, కన్వీనర్ మడిపల్లి కాళీ చరణ్ గౌడ్ ఆధ్వర్యంలో ఉద్యోగ జేఏసీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం, శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఐడిఓసి ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించినందుకు జిల్లా కలెక్టర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం లక్ష్మణరావు, అరవింద్ రెడ్డి, ముప్పిడి కిరణ్ కుమార్ రెడ్డి, రాగి శ్రీనివాస్, సర్దార్ హర్మిందర్ సింగ్, ప్రభాకర్ రెడ్డి, గంగారపు రమేష్, ప్రసాద్ రెడ్డి, శారద, సరిత, కరుణ, సూర్య, వీణ, రామచంద్ర రెడ్డి, బాస పవన్, పోల్ కిషన్, సుమంత్ రావు, వాస్తవిక గౌడ్, శ్రీమాన్, శంషోద్దీన్, లవకుమార్, కర్ణాకర్, అజ్గర్ అలీ, నారాయణ, రాజమల్లు తదితర ఉద్యోగ జేఏసీ నాయకులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

## అక్రమ అరెస్టులతో మా పోరాటాన్ని ఆపలేరు




కరీంనగర్ టౌన్, సెప్టెంబర్ 30, (జనంసాక్షి): పెండింగ్ బిల్లుల కోసం పోరాటం చేస్తున్న తాజా మాజీ సర్పంచులను అక్రమంగా అరెస్టు చేయడం ద్వారా తమ పోరాటాన్ని ఆపలేరని తాజా మాజీ సర్పంచుల జేఏసీ కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు జోగు లక్ష్మీరాజం (సాగర్) అన్నారు. బుధవారం కరీంనగర్ జిల్లా నూతన కలెక్టరేట్ ప్రారంభోత్సవానికి వస్తున్న సీఎం రేవంత్‌రెడ్డికి వినతిపత్రం అందజేసేందుకు వెళ్తుండగా పోలీసులు అడ్డుకుని అరెస్టు చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించారని తెలిపారు. పెండింగ్ బిల్లులు విడుదల చేసే వరకు తమ పోరాటం కొనసాగుతుందని ఆయన పేర్కొన్నారు.



## సీఎం రేవంత్‌రెడ్డి సభకు ఉద్యమకారుల హాజరు

### ఉద్యమకారులకు 250 గజాల స్థలం, రూ.25 వేల పెన్షన్ ఇవ్వాలని డిమాండ్

ఇల్లంతకుంట, సెప్టెంబర్ 30 (జనంసాక్షి):

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి రాజన్న సిరిసిల్ల జిల్లా పర్యటనలో భాగంగా నిర్వహించిన సభకు ఇల్లంతకుంట మండల ఉద్యమకారుల ఫోరం నాయకులు హాజరయ్యారు.ఉద్యమకారుల ఫోరం నాయకులు బట్టి చంద్రమౌళి, కూనబోయిన లక్ష్మణ్, బొంబాయి రవి, సింగిరెడ్డి నరసింహారెడ్డి, ఎండీ మోబిన్ తదితరులు సభకు హాజరయ్యారు. తెలంగాణ ఉద్యమకారులకు ప్రభుత్వం హామీ ఇచ్చిన విధంగా 250 గజాల స్థలం, నెలకు రూ.25 వేల పెన్షన్ త్వరగా అందించాలని వారు ముఖ్యమంత్రిని కోరారు.

## కరీంనగర్ అభివృద్ధి పై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి వినతి పత్రం అందజేత

### కరీంనగర్ కార్పొరేషన్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు వైద్యుల అంజన్ కుమార్



కరీంనగర్ బ్యూరో, సెప్టెంబర్ 30 (జనంసాక్షి) : బుధవారం రోజు కరీంనగర్ నూతన కలెక్టరేట్ ప్రారంభోత్సవానికి విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి కి, కరీంనగర్ కార్పొరేషన్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు, కార్పొరేటర్ వైద్యుల అంజన్ కుమార్ కరీంనగర్ నగర అభివృద్ధికి సంబంధించిన 8 అంశాలతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వైద్యుల అంజన్ కుమార్ మాట్లాడు తూ. కరీంనగర్ కార్పొరేషన్ ను అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు ముఖ్యమంత్రి ప్రత్యేక దృష్టి సారించాలని కోరామన్నారు. గత ప్రభుత్వంలో సీఎం హామీల పెండింగ్ బిల్లులు విడుదల కాకపోవడం వల్ల కొత్త పనులు చేపట్టలేని పరిస్థితి నెలకొందని, వాటిని వెంటనే విడుదల చేయాలని విజ్ఞప్తి చేశామన్నారు.

**ముఖ్యమంత్రి కి ఇచ్చిన వినతి పత్రంలోని ప్రధాన అంశాలు**

గతంలో ఇచ్చిన హామీల పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలని, కరీంనగర్ కార్పొరేషన్ కు ప్రత్యేక అభివృద్ధి నిధుల కింద రూ. 100 కోట్లు మంజూరు చేయాలని, రోజువారీ తాగునీటి సరఫరా కోసం ఎల్ఎండి లో ఎల్లప్పుడూ 15 టీఎంసీ ల నీరు నిల్వ ఉండేలా ఆదేశాలు ఇవ్వాలని, అర్హులైన పేదలకు చేయూత పెన్షన్లు అధిక సంఖ్యలో మంజూరు చేయాలని, ఎస్ఆర్ఆర్ కాలేజ్ లో పెండింగ్ లో ఉన్న రవీంద్ర భారతి భవన నిర్మాణాన్ని పూర్తి చేయడానికి నిధులు మంజూరు చేయాలని, నగరపాలక సంస్థలో ఖాళీగా ఉన్న ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేయాలని, ట్రాఫిక్ సమస్య పరిష్కారానికి నాలుగు లైన్ల రింగ్ రోడ్డు నిర్మించాలని, అపోలో హాస్పిటల్ నుండి వావిలాలపల్లి బ్రిడ్జి వరకు, అలాగే రేకుర్తి నుండి కొత్తపల్లి వరకు ఫోర్ లైన్ రోడ్లతో పాటు సెంట్రల్ లైటింగ్ మంజూరు చేయాలని తెలుపగా ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించి, తప్పకుండా పరిశీలిస్తామని హామీ ఇచ్చారని అంజన్ కుమార్ తెలిపారు.



## సైదాపూర్ లో మాజీ ఎమ్మెల్యే ఒడితల సతీష్ కుమార్ జన్మదిన వేడుకలు

సైదాపూర్ సెప్టెంబర్ 30 (జనంసాక్షి)

సైదాపూర్ మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు సోమారపు రాజయ్య ఆధ్వర్యంలో మాజీ ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి, స్వీట్లు, పండ్లు పంపిణీ చేశారు.అనంతరం బీఆర్ఎస్ మండల అధ్యక్షులు రాజయ్య మాట్లాడుతూ , సతీష్ కుమార్ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో నిండు నూరేళ్ళ జీవించాలని ఆకాంక్షించారు. భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని కోరుకుంటూ, ప్రజల కోసం నిరంతరం పనిచేసే మచ్చలేని నాయకుడు అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ సారాబుడ్ల ప్రభాకర్ రెడ్డి వెన్నంపల్లి సహకార సంఘం మాజీ అధ్యక్షులు బిల్లా వెంకట్ రెడ్డి మాజీ వైస్ ఎంపీపీ శ్రీధర్ రెడ్డి బిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి చెలిమల రాజేశ్వర్ రెడ్డి వివిధ గ్రామాల సర్పంచులు వివిధ గ్రామాల బిఆర్ఎస్ అధ్యక్షులు నాయకులు తదితరులు పాల్గొన్నారు

## ముదిమాణిక్యం మత్స్య సహకార సంఘం అధ్యక్షుడిగా జక్కుల బాబు ఏకగ్రీవ ఎన్నిక..

**రెండోవసారి అధ్యక్షుడిగా ఎన్నికైన బాబు..**

**నూతన కార్యవర్గానికి మాజీసర్పంచ్ ఘన సత్కారం**



చిగురుమామిడి సెప్టెంబర్ 30 (జనంసాక్షి): మండలంలోని ముదిమాణిక్యం గ్రామ మత్స్య పారిశ్రామిక సహకార సంఘం ఎన్నికలు ప్రశాంత వాతావరణం లో జరిగాయి.ఎన్నికల అధికారి, జూనియర్ ఇన్స్పెక్టర్ లత ఆధ్వర్యంలో ఈ నూతన కార్యవర్గ ఎన్నికల ప్రక్రియను నిర్వహించారు. ఈ ఎన్నికల్లో సంఘ సభ్యులందరూ ఏకాభిప్రాయంతో జక్కుల బాబును సంఘం అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జక్కుల బాబు అధ్యక్షుడిగా ఎన్నిక కావడం ఇది వరుసగా రెండోసారి ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షుడుగా నాగుల రాజేందర్,కార్యదర్శిగా జక్కుల మల్లేష్,డైరెక్టర్లుగా జక్కుల స్వామి,దుర్మట్ల కనకయ్య,జక్కుల కనకయ్య,జక్కుల రవి, యాట వెంకటయ్య,యాట రాజయ్య,జక్కుల బాబు రెండోసారి అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికైనందుకు సంతోషం వ్యక్తం చేస్తూ గ్రామానికి చెందిన మాజీసర్పంచ్ జక్కుల రవి నూతన అధ్యక్షుడిని, మిగిలిన కార్యవర్గ సభ్యులను శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా మత్స్య పారిశ్రామిక సంఘం అభివృద్ధికి అందరూ సమిష్టిగా కృషి చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సంఘ సభ్యులు,గ్రామ పెద్దలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## రైతులకు అందుబాటులో ఉంటా

### - సహకార సంఘం అధ్యక్షుడు పంతంగి రవిందర్

సైదాపూర్ సెప్టెంబర్ 30 (జనం సాక్షి)

సైదాపూర్ మండలంలోని వెన్నంపల్లి సహకార సంఘం బుధవారం రోజున నోడల్ ఆఫీసర్ శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో రైతుల సంక్షేమానికి పెద్దపీట వేస్తూ సహకార సంఘాన్ని మరింత బలోపేతం చేసేందుకు సమష్టిగా కృషి చేయాలని వెన్నంపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షుడు పంతంగి రవిందర్ గౌడ్ పిలుపునిచ్చారు. రైతులకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించేందుకు సంఘం కృషి చేస్తుందని తెలిపారు. మండలంలోని వెన్నంపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన మహాజన సభలో ఆయన మాట్లాడారు.సమావేశంలో ముందుగా సంఘం సీఈవో చెల్మల మల్లారెడ్డి సంఘం కార్యకలాపాలు, ఆర్థిక లావాదేవీలు, రైతులకు అందిస్తున్న సేవలకు సంబంధించిన నివేదికను సభ్యులకు చదివి వినిపించారు. అనంతరం సంఘం అభివృద్ధి, రైతుల సమస్యలు, రుణాల నిర్వహణ తదితర అంశాలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో సంఘ సభ్యులు,గ్రామ పెద్దలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# బీసీలపై అగ్రవర్ణాల కుట్ర

### కాంగ్రెస్‌లో గ్రూపు రాజకీయాలకు తెరదించాలి: ఎల్లె బాలకృష్ణ

గంభీరావుపేట, సెప్టెంబర్ 30 (జనం సాక్షి):

బీసీ అనగారిన వర్గాలపై అగ్రవర్ణాలు కుట్ర పన్నుతున్నాయని బీసీ రాజ్యాధికార సమితి రాష్ట్ర నాయకులు, మండల కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి, తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం జాయింట్ సెక్రటరీ ఎల్లె బాలకృష్ణ ఆరోపించారు. సిరిసిల్లలో సీఎం సభ సందర్భంగా ఏర్పాటు చేసిన ఫ్లెక్సీల్లో కాంగ్రెస్ నాయకులు సంగీతం శ్రీనివాస్, కేకే మహేందర్‌రెడ్డి విషయంలో ఫోటోల అంశంపై ఆయన అభ్యంతరం వ్యక్తం చేశారు. నియోజకవర్గంలో అధిక సంఖ్యలో ఉన్న బీసీలను కాంగ్రెస్ పార్టీ విస్మరించరాదని అన్నారు. మండల కాంగ్రెస్ అధ్యక్షుడిగా తిరుపతి గౌడ్‌ను అధిష్ఠానం నిర్ణయించిన అనంతరం కొందరు నాయకులు వర్గపోరుకు ఆజ్యం పోస్తున్నారని ఆరోపించారు. సీఎం సభకు జన సమీకరణ జరుగుతున్న సమయంలోనే నాయకుల మధ్య బాహాబాహీ చోటుచేసుకోవడం పార్టీ ప్రతిష్టకు నష్టం కలిగిస్తుందని అన్నారు. అందరినీ కలుపుకొని ముందుకు సాగాల్సిన నాయకత్వం గ్రూపు రాజకీయాలకు తావివ్వకూడదన్నారు. పార్టీ అంతర్గత పరిణామాలను ఎప్పటికప్పుడు అధిష్ఠానం దృష్టికి తీసుకెళ్తున్నామని తెలిపారు. కాంగ్రెస్‌పై ప్రజల్లో విశ్వాసం దెబ్బతినకముందే అధిష్ఠానం జోక్యం చేసుకుని సమస్యలకు పరిష్కారం చూపాలని బాలకృష్ణ కోరారు.

### రోడ్ ప్రమాద ఘటనలో డ్రైవర్ కు

# 6 నెలల జైలు శిక్ష ,జరిమానా

**- తీర్పునిచ్చిన ఖని అదనపు మున్సిఫ్ మేజిస్ట్రేట్ రామగిరి స్వారిక..**

గోదావరిఖని, జనంసాక్షి:

అజాగ్రత్తగా యాష్ ట్యాంకర్ నడిపి గోదావరిఖని సింగరేణి ఏరియా ఆసుపత్రి ఫార్మసిస్ట్ ఎర్రంబోతు సుజనా (51)మృతికి కారణమైన కేసులో నిందితుడైన ట్యాంకర్ డ్రైవర్ మహారాష్ట్ర లోని షోలాపూర్ జిల్లా కామాటి గ్రామానికి చెందిన దావూద్ షేక్ పై నేరం రుజువు కావడంతో 6 నెలల సాధారణ జైలు శిక్ష,?500 జరిమానా విధిస్తూ గోదావరిఖని 1 వ అదనపు మున్సిఫ్ మేజిస్ట్రేట్ రామగిరి స్వారిక బుధవారం తీర్పునిచ్చారు.ప్రాసిక్యూషన్ కథనం ప్రకారం..ఎన్టీపీసీ పిటిఎస్ లో నివాసం ఉంటూ..స్థానిక సింగరేణి ఆసుపత్రి లో ఫార్మసిస్ట్ గా పనిచేస్తున్న ఎర్రంబోతు సుజనా (51) ఫిబ్రవరి 21,2018 లో మధ్యాహ్నం విధులు ముగించుకుని తన జూపిటర్ మోపెడ్ వాహనం పై ఎన్టీపీసీ ఇంటికి వెళుతుండగా కవిత థియేటర్ దాటక,లయన్స్ భవన్ ఎదురుగా రాజీవ్ రహదారిపై వెళుతుండగా వెనక వైపునుంచి ట్యాంకర్ నడుపుతున్న షేక్ దావూద్ అజాగ్రత్త గా తన టాంకర్ ను తీసుకుని వెనకవైపు జూపిటర్ వాహనాన్ని ఢీకొట్టాడు.దీంతో జూపిటర్ వాహనాన్ని నడుపుతున్న సుజనా నడుం పై భాగం నుంచి,టాంకర్ వెళ్లటం తో అక్కడికక్కడే తీవ్ర రక్త గాయాలతో మృతి చెందింది.మృతురాలి కుమారుడు రాహుల్ మండేల పిర్యాదు మేరకు అప్పటి వన్ టౌన్ ఎస్ ఐ ఎండీ.కరీం బేగ్ కేసు నమోదు చేసుకొని కోర్ట్ లో నిందుతుని పై చార్జిషీట్ దాఖలు చేశారు.అనంతరం గోదావరిఖని వన్ టౌన్ సీఐ ఏ.ఇంద్రసేన రెడ్డి ఆధ్వర్యం లో కోర్ట్ డ్యూటీ ఆఫీసర్ లు అభి,ఎం. ఉదయ్,హోమ్ గార్డ్ కె.తిరుపతి కోర్ట్ లో సాక్షుల ను ప్రవేశపెట్టగా కోర్ట్ అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ నహీద ఫర్వీన్ ప్రాసిక్యూషన్ తరుపున తన వాదనలు వినిపించగా నిందితుని పై నేరం రుజువు కావటం తో శిక్షా ఖరారు చేస్తూ న్యాయమూర్తి తీర్పునిచ్చారు. నిందితుని కి శిక్ష పడేందుకు కృషి చేసిన సీఐ ఇంద్రసేన రెడ్డి తో పాటు ప్రాసిక్యూషన్ విభాగాన్ని,కోర్ట్ డ్యూటీ ఆఫీసర్ లను,హోమ్ గార్డ్ ను ఏసీపీ మడత రమేష్,పెద్దపల్లి డీసీపీ భూక్యా రాంరెడ్డి,రామగుండం సీపీ అంబర్ కిషోర్ ఝా అభినందించారు.

### సీఎం పర్యటన సందర్భంగా బిఆర్ఎస్ నాయకుల ముందస్తు అరెస్టు

మల్యాల సెప్టెంబర్ 30 (జనం సాక్షి)

బుధవారం మధ్యాహ్నం 3 గంటలకు సిరిసిల్లలో ముఖ్యమంత్రి సభ జరగనున్న నేపథ్యంలో, ముందు జాగ్రత్త చర్యల్లో భాగంగా మండలానికి చెందిన బీఆర్ఎస్ నాయకులను పోలీసులు ముందస్తుగా అరెస్ట్ చేశారు.అరెస్ట్ అయిన వారిలో మండల అధ్యక్షుడు జనగం శ్రీనివాస్,నాయకులు తాటిపాముల రాజేందర్,మిట్టపల్లి దశరథం,గడ్డం రాజేశం,కట్కూరి అరుణ్,పూదురు చందు, మునుగురి రంజిత్,చిన్న దుర్గయ్య,బాలె సంజీవ్, కొంక నరసయ్య,సంగ సత్యనారాయణ తదితరులు ఉన్నారు.





## గోదావరి పుష్కరాల ఏర్పాట్లపై క్షేత్రస్థాయిలో పరిశీలన చేసిన సీఎండీ కర్నాటి వరుణ్ రెడ్డి

మంథని, సెప్టెంబర్ 30, (జనంసాక్షి) :

మంథని గోదావరి పుష్కరాలు-2027 నేపథ్యంలో మంథని సెక్షన్ పరిధిలోని గోదావరి నది పుష్కర ఘాట్‌ను టీజీ ఎన్పీడీసీఎల్ సీఎండీ కర్నాటి వరుణ్ రెడ్డి బుధవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. పుష్కరాలకు వచ్చే భక్తులకు ఎలాంటి విద్యుత్ అంతరాయం కలగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని, పుష్కర ఘాట్ పరిసరాల్లో విద్యుత్ సరఫరా వ్యవస్థను పటిష్టంగా సిద్ధం చేయాలని అధికారులకు సూచించారు. విద్యుత్ భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తూ అవసరమైన అన్ని ఏర్పాట్లను సమగ్రంగా చేపట్టాలని ఆదేశించారు. ఈ సందర్భంగా పుష్కరాల ఏర్పాట్లకు సంబంధించి విద్యుత్ సరఫరా పరిస్థితి, అవసరమైన మౌలిక వసతులపై అధికారులతో సీఎండీ సమీక్షించారు. పుష్కరాల సమయంలో భక్తులకు నిరంతరాయంగా, నాణ్యమైన విద్యుత్ సరఫరా అందేలా అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని సూచించారు. అలాగే దుబ్బపల్లి ఇటీవల ఛార్జ్ చేసిన ఎస్‌హెచ్‌జీ సోలార్ ప్లాంట్‌ను క్షేత్రస్థాయిలో సీఎండీ పరిశీలించారు. ఈ సందర్భంగా సోలార్ ప్లాంట్ పనితీరు, విద్యుత్ ఉత్పత్తి, గ్రిడ్‌కు అనుసంధానం తదితర అంశాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. సౌర విద్యుత్ ఉత్పత్తిని ప్రోత్సహిస్తూ, పునరుత్పాదక ఇంధన వనరుల వినియోగాన్ని మరింత పెంచే దిశగా చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. సోలార్ ప్లాంట్ నిర్వహణలో భద్రతా ప్రమాణాలను పాటిస్తూ, ప్లాంట్‌ను సమర్థవంతంగా నిర్వహించాలని సీఎండీ సూచించారు.

ఈ పరిశీలనలో ఎస్ఈ వడ్లకొండ గంగాధర్, మంథని డీఈ, ఏఈడీ, ఏఈ, తదితర అధికారులు పాల్గొన్నారు.



## డి-46 కాలువ చివరి ఆయకట్టు భూములకు సాగునీరు అందించాలి

ఎడపల్లి, సెప్టెంబర్ 30 ( జనంసాక్షి ) :

నిజామాబాద్ జిల్లా ఎడపల్లి మండల పరిధిలోని ప్రధాన కాలువ ద్వారా డి-46 ఉపకాలువకు సాగునీరు చేరుతుంది. డి-46 ఆయకట్టు కాలువ కింద ఎడపల్లి మండలంలోని ఎడపల్లి, దుబ్బతండా, బ్రాహ్మణపల్లి, అలాగే బోధన్ మండలంలోని పెంటకలాన్, పెగడపల్లి, బర్దిపూర్, భూలక్ష్మి గ్రామాలకు చెందిన రైతులు సాగు చేసుకుంటున్నారు.ప్రస్తుతం పంటలు కోత దశకు చేరుకున్నప్పటికీ సకాలంలో సాగునీరు అందకపోవడంతో రైతులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో బుధవారం ఎడపల్లి, బోధన్ మండలాలకు చెందిన ఆయకట్టు రైతులు బోధన్ నీటిపారుదల శాఖ అధికారి కార్యాలయానికి వెళ్లి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ.. డి-46 కాలువ పర్యవేక్షణ ఇన్‌స్పెక్టర్‌గా పనిచేసిన ఆకుల గోపాల్‌ను తిరిగి అదే విధుల్లో నియమించాలని డిమాండ్ చేశారు. తానకలాన్ గ్రామానికి చెందిన కొంతమంది రైతుల ఒత్తిడితో ఆయనను బదిలీ చేయడం వల్ల ప్రస్తుతం డి-46 ఆయకట్టు రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని రైతులు ఆరోపించారు.డి-46 ఆయకట్టు పరిధిలోని రైతులకు సకాలంలో సాగునీరు అందించేందుకు గతంలో విధులు నిర్వహించిన ఆకుల గోపాల్‌ను ఎడపల్లి మండలానికి తిరిగి విధుల్లోకి తీసుకురావాలని సంబంధిత నీటిపారుదల శాఖ జిల్లా ఉన్నతాధికారులను రైతులు కోరారు. పంటలు కోత దశకు చేరుకునే అవకాశం ఉన్నందున, అంతకుముందే సాగునీరు అందించాలని రైతులు విజ్ఞప్తి చేశారు. ప్రస్తుతం బోధన్ నీటిపారుదల శాఖలో పనిచేస్తున్న అధికారుల పర్యవేక్షణ సక్రమంగా లేకపోవడం వల్లే సాగునీటి సరఫరాలో ఇబ్బందులు ఏర్పడుతున్నాయని రైతులు ఆరోపించారు.డి-46 కాలువ ఆయకట్టు కింద ఉన్న రైతులకు సకాలంలో సాగునీరు అందేలా చర్యలు తీసుకోవడంతో పాటు, గతంలో ఇక్కడ విధులు నిర్వహించిన ఆకుల గోపాల్‌ను తిరిగి యథావిధిగా నియమించాలని రైతులు మరోసారి విజ్ఞప్తి చేశారు. తమ సమస్యను పరిష్కరించకపోతే ఆందోళన చేపడతామని రైతులు హెచ్చరించారు.

# 36 ఏళ్ల సింగరేణి సేవలకు ఘన వీడ్కోలు

## ఆర్జీ-3, ఓసీ-1 గనిలో ఎలక్ట్రీషియన్‌గా పదవీ విరమణ చేసిన తుమ్మల అంజలి రెడ్డికి ఘన సన్మానం

**యైటింక్లైన్ కాలనీ (జనంసాక్షి)సెప్టెంబర్ 30:** సింగరేణి రామగుండం-3 ఏరియాలోని ఓపెన్ కాస్ట్ మైన్ నెం.1 (ఓసీ-1) గనిలో ఈపీ ఎలక్ట్రీషియన్‌గా విధులు నిర్వహిస్తూ పదవీ విరమణ పొందిన తుమ్మల అంజలి రెడ్డికి తోటి ఉద్యోగులు ఘనంగా సన్మానించి ఆత్మీయ వీడ్కోలు పలికారు. సింగరేణి సంస్థలో 36 సంవత్సరాలకు పైగా సుదీర్ఘ సేవలందించిన తుమ్మల సువర్ణ?అంజలి రెడ్డి దంపతులను యాజమాన్యం తరఫున పూలదండలు, శాలువాలతో సత్కరించారు. అనంతరం స్వీట్లు, పదవీ విరమణ జ్ఞాపిక, సూట్‌కేస్‌తో పాటు సర్వీస్ సర్టిఫికెట్, సీఎంఆర్‌ఎస్ మెడికల్ కార్డును అందజేశారు.

**తోటి ఉద్యోగుల ఆత్మీయ సత్కారం**

పదవీ విరమణ కార్యక్రమంలో వివిధ కార్మిక సంఘాల ప్రతినిధులు, విభాగాల ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొని అంజలి రెడ్డిని ఘనంగా సత్కరించారు. ఏఐటీయూసీ, ఐఎన్‌టీయూసీ, టీబీజీకేఎస్, సేఫ్టీ డిపార్ట్‌మెంట్, సర్వే డిపార్ట్ మెంట్, నాలుగు షిఫ్టుల ఎలక్ట్రికల్ డిపార్ట్‌మెంట్, పంప్ సెక్షన్, ఎలక్ట్రీషియన్ అప్రెంటీసులు జట్లుగా వచ్చి శాలువాలతో సన్మానించారు. అలాగే పూర్వ ఉద్యోగులు సుధాకర్ రావు, వింజమూరి అంజయ్య, మోహన్ రెడ్డిలు కూడా అంజలి రెడ్డిని శాలువాలతో సత్కరించి, పూల బొకేలు, స్వీట్లు, జ్ఞాపికలు అందజేశారు.



**బంగారు ఉంగరంతో ప్రత్యేక సత్కారం**

పవర్ సిస్టమ్ విభాగంలో పనిచేసిన అంజలి రెడ్డిని విభాగాధిపతి పోలు రాజు ఆధ్వర్యంలో తోటి విభాగం ఉద్యోగులు ప్రత్యేకంగా సన్మానించారు. పూల దండలు, శాలువాలతో సత్కరించడంతో పాటు బంగారు ఉంగరాన్ని అందజేసి తమ ఆత్మీయతను చాటుకున్నారు.

**సేవలను కొనియాడిన అధికారులు, ఉద్యోగులు**

ఈ కార్యక్రమంలో అధికారులు ప్రవీణ్ వి. ఫాటింగ్, కాలరీ ఇంజనీర్ జి.ఎస్. నజీర్ అహ్మద్, గని ఇన్‌చార్జి మేనేజర్ బైరి రమేష్, సీ.ఎం.ఓ.ఏ ప్రతినిధి డీజీఎం కొలుగురు కిషన్, సీనియర్ పర్సనల్ అధికారి సాయి స్వరూప్, ఐఎన్‌టీయూసీ కేంద్ర కార్యదర్శి గడ్డం తిరుపతి యాదవ్, ఏఐటీయూసీ పిట్ కార్యదర్శి డి.టి. రావు, తోటి ఉద్యోగులు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ అంజలి రెడ్డి సింగరేణిలో సుదీర్ఘకాలం అందించిన సేవలను, విధి నిర్వహణలో చూపిన నైపుణ్యాన్ని, తోటి ఉద్యోగులతో మెలిగిన ఆత్మీయతను కొనియాడారు. పదవీ విరమణ అనంతరం ఆమె కుటుంబ సభ్యులతో ఆనందంగా, ఆరోగ్యంగా జీవించాలని ఆకాంక్షించారు.

**నూతన స్టేజి షెడ్‌లో తొలి కార్యక్రమం**

ఆపరేషన్ సైట్ ఆఫీస్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన స్టేజి షెడ్‌లో నిర్వహించిన తొలి కార్యక్రమం ఇదే కావడంతో ఉద్యోగులంతా ఆనందంగా పాల్గొన్నారు. కార్యక్రమాన్ని ఆత్మీయ వాతావరణం లో నిర్వహించి అంజలి రెడ్డికి ఘనమైన వీడ్కోలు పలికారు.సుదీర్ఘకాలం సింగరేణి సంస్థకు సేవలందించిన అంజలి రెడ్డికి పదవీ విరమణ సందర్భంగా ఉద్యోగులు, అధికారులు, కార్మిక సంఘాల ప్రతినిధులు శుభాకాంక్షలు తెలిపారు.



## మహిళా అభివృద్ధి సంక్షేమంపై అవగాహన

### జాతీయ గ్రామీణ అభివృద్ధి సంస్థ కన్సల్టెన్సీ ఆశాలత

**ముస్తాబాద్ సెప్టెంబర్ 30 (జనంసాక్షి)**

మహిళా అభివృద్ధి సంక్షేమం పై గ్రామాల్లో మహిళలను చైతన్యం పరుచుటకు జాతీయ గ్రామిణ అభివృద్ధి సంస్థ ద్వారా జరుగుతున్న కార్యక్రమాలపై అవగాహనతో పాటు క్షేత్రస్థాయి పరిశీలనలో భాగంగా మండలంలోని గూడూరు రావడం జరిగిందని పి ఆర్ ఆర్ డి కన్సల్టెన్సీ ఆశాలత పేర్కొంది. గత జనవరిలో గ్రామాల్లో నూతనంగా సర్పంచ్లను ఎన్నుకున్న వారిలో 40 మంది మహిళా సర్పంచులను ఎంపిక చేసి హైదరాబాదులోని జాతీయ గ్రామీణ అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో సర్పంచ్ వీధిలో అభివృద్ధి కార్యక్రమాలపై అవగాహన కల్పించడం జరిగిందన్నారు దీనిలో భాగంగా గ్రామములో జరుగుతున్న మహిళా సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు గ్రామాభివృద్ధి తో పాటు పలు విషయాలను క్షేత్రస్థాయిలో పరిశీలించడం జరిగిందన్నారు పరిశీలన అనంతరము గ్రామాల లో జరిగిన కార్యక్రమాలను జాతీయస్థాయి అధికారులు మొదటి రెండవ మూడవ భాగాలుగా విభజించి మొదట నిలిచిన గ్రామాలకు కోటి రూపాయల బహుమతి అందించడం జరుగుతుందన్నారు గ్రామాల్లో మహిళా చైతన్యంతో పాటు గ్రామాల అభివృద్ధికి జరుగుతున్న కార్యక్రమాల పై అవగాహన పెంచుకొని మహిళా సర్పంచులు ముందుండే విధంగా కృషి చేయడం జరుగుతుందన్నారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ చీటీ సునీత నర్సింగారావు అంగన్వాడి టీచర్ ఆశా వర్కర్ మహిళా సంఘం నాయకులు వీజీ రాంజీ సిబ్బంది శాఖ సిబ్బంది ఆనంద్ మోహన్ తో పాటు సిబ్బంది పాల్గొన్నారు.



## బ్యాంకింగ్ లావాదేవీల్లో అప్రమత్తత అవసరం

### కేడీసీసీ బ్యాంక్ మేనేజర్ కె. ఉదయశ్రీ

**మంథని, సెప్టెంబర్ 30, (జనంసాక్షి) :**

బ్యాంకింగ్ లావాదేవీలు, డిజిటల్ చెల్లింపుల విషయంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కేడీసీసీ బ్యాంక్ మేనేజర్ కె. ఉదయశ్రీ సూచించారు. బుధవారం మంథని మండలం వెంకటాపూర్ గ్రామంలో ఆర్థిక అక్షరాస్యత అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా మేనేజర్ కె.ఉదయశ్రీ మాట్లాడుతూ లోన్ యాప్‌లు, లాటరీలు, పార్ట్‌టైమ్ ఉద్యోగాలు, విదేశీ ప్రయాణాలు, తక్కువ పెట్టుబడితో అధిక లాభాలు, పాన్ కార్డు అప్‌డేట్, ఆధార్ కార్డు లింకేజీ పేరుతో వచ్చే అనుమానాస్పద మెసేజ్‌లు, లింక్‌లను నమ్మవద్దని సూచించారు. ఓటీపీలు, ఏటీఎం పిన్‌లు, పాస్‌వర్డ్‌లు, బ్యాంకు ఖాతా వివరాలను ఎవరికీ వెల్లడించవద్దన్నారు.

గూగుల్‌లో లోన్ యాప్‌ల కోసం వెతకడం చేయవద్దని, సైబర్ నేరగాళ్లు ఆశ, భయం అనే అంశాలను ఆసరాగా చేసుకుని ప్రజలను మోసం చేస్తున్నారని తెలిపారు. డెబిట్, క్రెడిట్ కార్డులను ఉపయోగించే సమయంలో కూడా జాగ్రత్తలు పాటించాలని సూచించారు. బ్యాంకు ఖాతాదారులు తమ కేవైసీ వివరాలను ఎప్పటికప్పుడు సమర్పించాలని కోరారు. రైతుల వ్యవసాయ అవసరాల కోసం పంట రుణాలు అందించేందుకు బ్యాంకు ఎల్లప్పుడూ ముందుంటుందని, కిసాన్ క్రెడిట్ కార్డు ద్వారా రుణాలు అందిస్తున్నామని తెలిపారు. పాడి పశువులు, గొర్రెలు, పండ్ల తోటలు, ఆయిల్‌పామ్ తోటలు, పాలీహౌస్‌లు, పవర్ టిల్లర్లు, గోదాములు, ట్రాక్టర్లు, హార్వెస్టర్లు, గోల్డ్ లోన్లు, స్వయం సహాయక సంఘాలు, గృహ నిర్మాణం, వ్యాపారాలు, వ్యక్తిగత రుణాలు, విదేశీ విద్య తదితర అవసరాలకు వివిధ రకాల రుణ సదుపాయాలు అందుబాటులో ఉన్నాయని వివరించారు.ఈ కార్యక్రమంలో ఏఎంసి చైర్మన్ కుడుదుల వెంకన్న, సర్పంచ్ తోట పోచయ్య, ఉపసర్పంచ్ కీర్తి సాయి, కేడీసీసీ బ్యాంక్ ఫీల్డ్ ఆఫీసర్ సందెబోయిన శ్రీనివాస్, ఎఫ్ ఎల్ సి మోహన్ రావు, బ్యాంకు సిబ్బంది మహేశ్వరి, సహకార సంఘం సిబ్బంది నారామల్ల విద్యాసాగర్, పైడాకుల రాకేష్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



## విద్యుత్ సాగునీరు లేక రైతులు అవస్థలు పడుతున్నారు

### సమస్యలు పరిష్కరించాలని సబ్ స్టేషన్ ముందు నిరసన

**ఇల్లందకుంట, సెప్టెంబర్ 30 (జనంసాక్షి)**

రైతులకు సకాలంలో సాగునీరు అందక ఇబ్బందులు ఎదురవుతున్న నేపథ్యంలో, విద్యుత్ సరఫరాలో అంతరాయాలను నిరసిస్తూ బుధవారం ఇల్లందకుంట మండలం బీజేపీ మండల అధ్యక్షులు బైరెడ్డి రమణారెడ్డి ఆధ్వర్యంలో జమ్మికుంట కొత్తపల్లి కరెంట్ ఆఫీస్ ముందు ధర్నా కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా బైరెడ్డి రమణారెడ్డి మాట్లాడుతూ తక్కువ వర్షపాతం, ఎల్-నినో ప్రభావంతో రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని, వ్యవసాయానికి నిరంతర విద్యుత్ సరఫరా అందించాలని డిమాండ్ చేశారు.కొత్తపల్లి విద్యుత్ శాఖ ఏ ఈ కార్యాలయం ముందు ధర్నా కార్యక్రమం నిర్వహించి వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమం లో కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు కంకణాల రవీందర్ రెడ్డి, కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు తుపాకుల సతీష్, మండల వైస్ ప్రెసిడెంట్ చింతల ఐలయ్య, మహిళా మోర్చా మండల అధ్యక్షులు గుడికందుల పావని, జంగం సమ్మయ్య, గురుకుంట్ల సంజీవ్,తిప్పరబోయిన సమ్మయ్య, ఇంగ్లే రమేష్,ఆళ్ల గోపాల్ రెడ్డి,చిలుక రమేష్,కోడం భరత్ రైతులు, నాయకులు పాల్గొన్నారు.

## జాతీయ యోగ పోటీలకు వైష్ణవి

### క్రీడాకారిణికి ఆర్థిక సహాయం అందించిన కేశవరావు



**గంభీరావుపేట, సెప్టెంబర్ 30 (జనం సాక్షి):**గంభీరావుపేటకు చెందిన డీకొండ వైష్ణవి జాతీయ స్థాయి యోగ పోటీలకు ఎంపికైంది. ఈ నెల 11, 12 తేదీల్లో యోగ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి పోటీల్లో 8?10 ఏళ్ల వయస్సు విభాగంలో పాల్గొని అత్యుత్తమ ప్రతిభ కనబరిచింది. దీంతో అక్టోబర్ 2, 3 తేదీల్లో రాజస్థాన్‌లోని జైపూర్‌లో జరిగే జాతీయ స్థాయి యోగ పోటీల్లో పాల్గొనే అవకాశం దక్కింది. జాతీయ పోటీలకు వెళ్తున్న వైష్ణవికి కొల్లమద్ది మాజీ సర్పంచ్ కేశవరావు, గంభీరావుపేట మండల మార్నింగ్ వాకర్స్ అసోసియేషన్ సభ్యులు ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా వైష్ణవి ప్రతిభను అభినందిస్తూ జాతీయ స్థాయిలో రాణించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో మండల పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, మండల కన్వీనర్ భాను, పీఈటీ భానురేఖ, సైమా అకాడమీ కోచ్‌లు విక్రమ్, దేవయ్య తదితరులు పాల్గొన్నారు.



## యంత్రాలను పూర్తిస్థాయిలో వినియోగించాలి : ఆర్జీత్రీ జి.యం

**రామగిరి జనం సాక్షి (సెప్టెంబర్ 30):**

యంత్రాలను పూర్తిస్థాయిలో వినియోగించి, నిర్దేశించిన ఉత్పత్తి లక్ష్యాలను భద్రతతో సాధించుకోవాలని రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ సుంకర మధుసూదన్ అన్నారు.బుధవారం ఓసిపి-2 ఉపరితల గని నందు టాటా హిటాచీ కంపెనీ కి చెందిన సుమారు 56 లక్షల 07వేల విలువ గల 1.0 క్యూబిక్ మీటర్ల సామర్థ్యం గల నూతన షావెల్ యంత్రాన్నీ రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ సుంకర మధుసూదన్× ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొత్త యంత్రాలను కొనుగోలు చేయుట కొరకు అనుమతులను మంజూరు చేసిన సంస్థ ఉన్నతాధికారులకు ధన్యవాదాలు తెలియజేశారు. సంబంధిత ఉద్యోగులను ఉద్దేశించి మాట్లాడుతూ యంత్రాలను పూర్తిస్థాయిలో వినియోగిస్తూ, భద్రతతో కూడిన ఉత్పత్తి సాధించుకోవాలని, యంత్రములో అమర్చిన రక్షణ పరికరాలు అవసరమైనప్పుడు తప్పకుండా వినియోగించి ప్రమాదాలు నివారించాలని కోరారు.యంత్ర మరమ్మతులు సకాలంలో పూర్తి చేయాలని సూచించారు, భద్రతా నియమాలు పాటించడంలో అలసత్వం వహించవద్దని తెలిపారు.అలాగే సీనియర్ ఉద్యోగులు, జూనియర్ ఉద్యోగులకు పని విషంలో తమకున్న అనుభవాలు, నైపుణ్యాన్ని తెలియజేస్తూ, మెలుకువలు నేర్పించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల నాయకులు యం.రామచంద్ర రెడ్డి, కోట రవీందర్ రెడ్డి, అధికారుల సంఘం అధ్యక్షుడు కోల శ్రీనివాస్, ఏరియా ఇంజినీర్ ఎ.ఉదయ భాస్కర్, ప్రాజెక్ట్ ఆఫీసర్ జె.రాజశేఖర్, ఇంచార్జ్ ప్రాజెక్ట్ ఇంజనీర్ సతీష్ చక్రవర్తి, మేనేజర్ భరత్ కుమార్, టాటా హిటాచీ అధికారులు, ఇతర అధికారులు, ఉద్యోగులు, కార్మిక సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# నిజాన్ని నిర్భయంగా రాయాలి : జర్నలిస్టులే ప్రజా స్వరం

## బాన్సువాడలో జర్నలిస్టుల శిక్షణ తరగతులు విజయవంతంగా ముగింపు




**బాన్సువాడ, సెప్టెంబర్ 30 (జనంసాక్షి):** సమాజంలో నైతిక విలువలను కాపాడుతూ, నిజాన్ని నిర్భయంగా వెలుగులోకి తీసుకురావడం జర్నలిస్టుల ప్రధాన బాధ్యత అని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ పేర్కొన్నారు. తెలంగాణ మీడియా అకాడమీ ఆధ్వర్యంలో కామారెడ్డి జిల్లా జర్నలిస్టుల కోసం బాన్సువాడలోని శ్రీరామ్ నారాయణ కేడియా (ఎస్ ఆర్ ఎన్ కె ) డిగ్రీ కళాశాలలో నిర్వహించిన రెండు రోజుల శిక్షణ తరగతులు బుధవారం ఘనంగా ముగిశాయి. ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ మాట్లాడుతూ, జర్నలిస్టులు ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధిగా పనిచేస్తారని అన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అర్హులైన వారికి చేరేలా అవగాహన కల్పించడం, జిల్లాలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడం మీడియా బాధ్యతగా పేర్కొన్నారు. జిల్లాలో సుమారు 500 మంది జర్నలిస్టులకు అక్రిడిటేషన్ కార్డులు జారీ చేసినట్లు తెలిపారు. ఆధునిక కాలంలో సమాచారాన్ని ప్రచురించే ముందు రెండు సార్లు నిర్ధారించుకోవడం అవసరమని, వాస్తవ నిర్ధారణతోనే జర్నలిజం విలువ పెరుగుతుందని సూచించారు. తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ కె. శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, జర్నలిస్టులు నిజాన్ని ధైర్యంగా రాయడంతో పాటు ప్రజా సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. వార్తలు వాస్తవాధారంగా ఉండాలని, సమాజానికి ఉపయోగపడేలా ఉండాలని సూచించారు. సమాచార హక్కు చట్టంపై అవగాహన పెంపొందించుకోవాలని, ఆధునిక సాంకేతికతను వృత్తి నైపుణ్యం పెంపుకు వినియోగించుకోవాలని తెలిపారు. సోషల్ మీడియాలో వచ్చే సమాచారాన్ని నమ్మే ముందు నిజ నిర్ధారణకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ఈ శిక్షణలో తొమ్మిది మంది సీనియర్ జర్నలిస్టులు, ఎడిటర్లు వార్తా సేకరణ, రచన, నైతిక విలువలు, చట్టపరమైన అంశాలు వంటి విభిన్న అంశాలపై మార్గనిర్దేశం చేశారు. రెండు రోజుల పాటు జరిగిన ఈ శిక్షణ కార్యక్రమంలో కామారెడ్డి జిల్లా వివిధ మండలాల నుంచి పెద్ద సంఖ్యలో జర్నలిస్టులు పాల్గొన్నారు.

ముగింపు కార్యక్రమంలో అదనపు కలెక్టర్, ఇన్‌చార్జి డీపీఆర్వో ఎన్.వై. గిరి, మీడియా అకాడమీ కార్యదర్శి నాగులపల్లి వెంకటేశ్వర రావు, టీయూడబ్ల్యూజే జిల్లా అధ్యక్షుడు రజనీకాంత్, మేనేజర్ శైలేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. శిక్షణలో పాల్గొన్న జర్నలిస్టులకు సర్టిఫికెట్లు అందజేశారు.



### ప్రతి విద్యార్థిని బాల్యవివాహాలు ర్యాగింగ్ యాక్ట్ చట్టాలపై

# అవగాహన కలిగి ఉండాలి

## న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ ముద్దసాని నీలిమ

**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 30 జనం సాక్షి:**
నిజామాబాద్ నగరంలోని తెలంగాణ ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ మహిళ డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు బాల్య వివాహాలు ర్యాగింగ్ యాక్ట్ చట్టాల పైన న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ ముద్దసాని నీలిమ అవగాహన కల్పించారు. బుధవారం మధ్యాహ్నం 12 గంటల సమయంలో విద్యార్థుల" ఫ్రెషర్స్ పార్టీ " కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ చైర్మన్ నీలిమ హాజరై మాట్లాడుతూ విద్యార్థులకు బాల్య వివాహాల పై మరియు ర్యాగింగ్ యాక్ట్ చట్టాల గురించి అవగాహన కల్పించారు.

ప్రతి విద్యార్థిని విద్యార్థులు చదువుతోపాటు ఇప్పుడున్న జనరేషన్లో చట్టాల పైన కూడా అవగాహన కలిగి ఉండాలని, అంతేకాకుండా తల్లిదండ్రుల ప్రేమ విలువ కన్నా , ఏది ముఖ్యం కాదనీ? , కావున ఇతరుల మాటలవళ్ళ మీ యొక్క బంగారు భవిష్యత్తును చేతులారా పడుచేసుకోకుండ, మంచి స్థాయికి ఎదగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నీలిమ ముద్దసానీ జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి నిజామాబాద్,సుధా సింధు. వైస్ ప్రిన్సిపల్, తెలంగాణ ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ మహిళ డిగ్రీ కళాశాల.
మరియు కాలేజీ విద్యార్థులు, యాజమాన్యం మరియు జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కంటి వైద్యానికి గంబీరుపూర్ గ్రామ నుండి ప్రత్యేక బస్సు

**కథలాపూర్, సెప్టెంబర్ 30 (జనం సాక్షి )**
కథలాపూర్ మండలం గంబీరుపూర్ గ్రామంలో కంటి సమస్యలతో బాధపడుతున్న గ్రామస్థులకు వైద్య సేవలు అందించేందుకు ప్రతిమ ఆసుపత్రి ఆధ్వర్యంలో ప్రత్యేక కంటి వైద్య శిబిరం నిర్వహించారు. ఇందుకోసం ప్రత్యేక బస్సును ఏర్పాటు చేసి కంటి సమస్యలతో వచ్చిన వారిని కరీంనగర్‌లోని ప్రతిమ ఆసుపత్రికి తరలించారు. ఆసుపత్రిలో వైద్యులు కంటి పరీక్షలు నిర్వహించగా, ఐదుగురికి కంటి శస్త్రచికిత్స అవసరమని గుర్తించారు. వారికి అవసరమైన వైద్య పరీక్షలు పూర్తి చేసి, వైద్యుల సూచనల మేరకు కంటి శస్త్రచికిత్సలు చేయనున్నట్లు తెలిపారు. గ్రామీణ ప్రాంత ప్రజలకు అందుబాటులో వైద్య సేవలు అందించేందుకు ప్రతిమ ఆసుపత్రి చేస్తున్న సేవలు అభినందనీయమని గ్రామస్థులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మనోహర్, సాయి రెడ్డి,రవి గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.




# పారమితలో జీవవైవిధ్యంపై అవగాహన

**కరీంనగర్ కల్చరల్,సెప్టెంబర్ 30(జనం సాక్షి)**



కరీంనగర్ స్థానిక పారమిత ఉన్నత పాఠశాలలో “సుస్థిరత? జీవవైవిధ్య పరిరక్షణ” అంశంపై ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. విద్యార్థుల్లో పర్యావరణ పరిరక్షణ,జీవవైవిధ్య సంరక్షణపై అవగాహన కల్పించడమే కార్యక్రమం ఉద్దేశ్యమని ప్రధానోపాధ్యాయులు బాలాజీ తెలిపారు. ప్రాజెక్ట్ హెడ్,ఎకో క్లబ్ మెంటార్లు లలిత్ మోహన్ సాహు,అనిల్ మార్గదర్శకత్వంలో 8వ తరగతి విద్యార్థులు కె.ఆరుష్,ఎం.ఆదిష్,ఈ. రితీష్, ఎ. శ్రీ వర్ధన్,జె.సాయి సాన్విత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. జీవవైవిధ్య పరిరక్షణ ప్రాముఖ్యత,సహజ వనరుల సంరక్షణ,ప్రకృతిలోని జీవరాశులతో సహజీవనం చేయాల్సిన అవసరాన్ని వివరిస్తూ పలు కార్యక్రమాలను ప్రదర్శించారు. జీవవైవిధ్య వారోత్సవాల్లో భాగంగా నిర్వహించిన చిత్రలేఖనం,వ్యాసరచన, వక్తృత్వం,క్విజ్,పోస్టర్ తయారీ, మొక్కల పెంపకం,నినాదాల రచన తదితర పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రశంసాపత్రాలు, బహుమతులు అందజేశారు. అటవీ నిర్మూలన,కాలుష్య దుష్పరిణామాలను తెలియజేసే నాటిక,జీవవైవిధ్య థీమ్ సాంగ్,సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా బాలాజీ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి ప్రకృతి సంరక్షకుడిగా మారాలని,మొక్కలు నాటడం,ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించడం, వన్యప్రాణులను సంరక్షించడం ద్వారా పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములు కావాలని సూచించారు. కార్యక్రమం ముగింపులో విద్యార్థులు “భూమాతను, ప్రకృతిని పరిరక్షిస్తాం” అంటూ ప్రతిజ్ఞ చేశారు. పాఠశాల అధినేత డా.ఇనుగంటి ప్రసాద్ రావు విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు. డైరెక్టర్లు ప్రసూన, అనుకర్ రావు,వినోదరావు,వి.యు.యం. ప్రసాద్,హనుమంత రావు,ప్రధానోపాధ్యాయులు ప్రశాంత్,బాలాజీ,కవితా ప్రసాద్,సమన్వయకర్తలు శ్రీనాథ్, చంద్రసేన,ఉపాధ్యాయులు పాల్గొని విద్యార్థులను అభినందించారు.

# అత్యవసర వేళ ప్రాణదాతలుగా నిలవాలి

## ప్రతి ఉద్యోగి సి పి ఆర్  శిక్షణ పొందాలి: ఏరియా జీఎం టి. లక్ష్మీపతి గౌడ్

**వకీల్‌పల్లి: (జనంసాక్షి):**
అత్యవసర పరిస్థితుల్లో విలువైన ప్రాణాలను కాపాడేందుకు సింగరేణి ఉద్యోగులందరూ సి పి ఆర్ (కార్డియో పల్మనరీ రెసిసిటేషన్)పై పూర్తి స్థాయిలో శిక్షణ పొందాలని ఏరియా జనరల్ మేనేజర్ శ్రీ టి. లక్ష్మీపతి గౌడ్ సూచించారు.
సింగరేణి యాజమాన్యం ఉద్యోగుల ఆరోగ్య పరిరక్షణలో భాగంగా నిర్వహిస్తున్న సి పి ఆర్ క్షణ కార్యక్రమాన్ని బుధవారం వకీల్‌పల్లి గనిలో ఏరియా జీఎం పరిశీలించారు. ఈ సందర్భంగా ఉద్యోగులకు సిపిఆర్ విధానాన్ని ప్రాక్టికల్‌గా చేసి చూపిస్తున్న తీరును స్వయంగా పరిశీలించారు. శిక్షణ అందిస్తున్న రెస్క్యూ ట్రైన్డ్ పర్సన్స్‌ను అభినందించారు.

**అత్యవసర సమయంలో సి పి ఆర్ ఎంతో కీలకం**

ఈ సందర్భంగా జీఎం మాట్లాడుతూ.. సింగరేణి యాజమాన్యం ఉద్యోగుల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి సారించి సి పి ఆర్ శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహిస్తోందన్నారు. గనిలో పనిచేస్తున్న ప్రతి ఉద్యోగి, సూపర్‌వైజర్, అధికారి సి పి ఆర్ శిక్షణను క్షుణ్ణంగా నేర్చుకోవాలని సూచించారు. అత్యవసర పరిస్థితుల్లో సకాలంలో సిపిఆర్ అందించడం ద్వారా విలువైన ప్రాణాలను కాపాడే అవకాశం ఉంటుందని తెలిపారు.

**ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవర్చుకోవాలి**

ఉద్యోగులు తమ వ్యక్తిగత ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని జీఎం సూచించారు. పౌష్టికాహారం తీసుకోవడంతో పాటు తగినంత నిద్ర, ప్రతిరోజూ శారీరక శ్రమ చేయడం అలవాటుగా మార్చుకోవాలని అన్నారు.



తమ అలవాట్లను పిల్లలు కూడా గమనిస్తారని, అందువల్ల సెల్‌ఫోన్‌లు, టీవీలకు బానిసలు కాకుండా అవసరమైన మేరకే వాటిని వినియోగించాలని సూచించారు. గుట్కా, తంబాకు, ధూమపానం, మద్యపానం వంటి హానికరమైన అలవాట్లకు దూరంగా ఉండాలని హితవు పలికారు. అలాగే విధులకు గైర్హాజరు కాకుండా క్రమశిక్షణతో పనిచేయాలని, కష్టపడి సంపాదించిన ప్రతి రూపాయిని కుటుంబ సంక్షేమానికి వినియోగించుకోవాలని ఉద్యోగులకు సూచించారు. అనంతరం ఉద్యోగులందరితో జీఎం రక్షణ ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో ఏరియా సేఫ్టీ ఆఫీసర్ శ్రీ బి.వి. సత్యనారాయణ, గని మేనేజర్ శ్రీ బి. మల్లేష్, సేఫ్టీ ఆఫీసర్ శ్రీ రాంకుమార్, సంక్షేమాధికారి శ్రీ నరేష్, ఏరియా సెక్యూరిటీ ఆఫీసర్ శ్రీ షరీఫ్ మహ్మద్, షిఫ్ట్ జమేదార్ శ్రీ బంగారు శ్రీనివాస్, రెస్క్యూ ట్రైన్డ్ పర్సన్స్, ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# రైతుల కోసం ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు

**మంగ్లూర్‌లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతారావు**



నిజాంసాగర్, సెప్టెంబర్ 30 (జనంసాక్షి): రైతులు పండించిన వరి ధాన్యానికి ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర అందేలా కొనుగోలు కేంద్రాలను వినియోగించుకోవాలని జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతారావు సూచించారు. నిజాంసాగర్ మండలం అచ్చంపేట పీఏసీఎస్ పరిధిలోని మంగ్లూర్ గ్రామంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని బుధవారం ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతారావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. రైతులు పండించిన ధాన్యాన్ని దళారులకు తక్కువ ధరకు విక్రయించకుండా ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని సూచించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ధాన్యం కొనుగోలు ప్రక్రియ సజావుగా జరిగేలా అధికారులు, సహకార సంఘాల సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని తెలిపారు. ధాన్యంలో నాణ్యతా ప్రమాణాలు పాటించి, రైతులకు పారదర్శకంగా కొనుగోలు ప్రక్రియ నిర్వహించాలని సూచించారు. అచ్చంపేట పీఏసీఎస్ పరిధిలో కొనుగోలు కేంద్రం అందుబాటులోకి రావడంతో మంగ్లూర్‌తో పాటు పరిసర గ్రామాల రైతులకు ధాన్యం విక్రయించేందుకు సౌకర్యం కలగనుంది. రైతులు తమ ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చి ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని నాయకులు కోరారు. కార్యక్రమంలో కామారెడ్డి జిల్లా డీసీసీ అధ్యక్షుడు ఏలే మల్లికార్జున్, పిట్లం ఏఎంసీ అధ్యక్షుడు మనోజ్, అచ్చంపేట సహకార సంఘం అధ్యక్షుడు కే. నర్సింహారెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ప్రజా పండరి, గ్రామ సర్పంచ్ రాజు, సంఘం కార్యదర్శి సంగమేశ్వర్, లక్ష్మయ్య, డైరెక్టర్ భూమయ్య, సిబ్బంది, వివిధ గ్రామాల సర్పంచులు, ఆయా సహకార సంఘాల అధ్యక్షులు, కాంగ్రెస్ నాయకులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# నిజాంసాగర్ పీహెచ్‌సీని విస్తృతంగా తనిఖీ చేసిన ఎన్‌హెచ్ఆర్‌సీ ప్రత్యేక ప్రతినిధి

**వైద్య సేవలు, రోగుల సౌకర్యాలపై ఆరా - పారిశుద్ధ్యం, బయో మెడికల్ వ్యర్థాల నిర్వహణ పరిశీలన**



నిజాంసాగర్, సెప్టెంబర్ 30 (జనంసాక్షి): నిజాంసాగర్ మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జాతీయ మానవ హక్కుల కమిషన్ (ఎన్‌హెచ్ఆర్‌సీ) ప్రత్యేక ప్రతినిధి దేవేందర్ కుమార్ బుధవారం విస్తృతంగా తనిఖీ చేశారు. ప్రజలకు అందుతున్న వైద్య సేవలు, ఆస్పత్రిలో రోగులకు కల్పిస్తున్న మౌలిక సదుపాయాలు, పారిశుద్ధ్య నిర్వహణ తదితర అంశాలను ఆయన క్షేత్రస్థాయిలో పరిశీలించారు. డీఎంహెచ్ఓ డా. వెంకటేశ్‌తో కలిసి ఆస్పత్రిలోని బహిరంగ రోగుల విభాగం (ఓపీ), అంతర్గత రోగుల విభాగం (ఐపీ), ప్రయోగశాల, ఔషధాల పంపిణీ కేంద్రం (ఫార్మసీ) గదులను పరిశీలించారు. ఆయా విభాగాల్లో రోగులకు అందుతున్న సేవలు, వైద్య పరీక్షల నిర్వహణ, మందుల లభ్యత తదితర అంశాలపై సంబంధిత సిబ్బందిని వివరాలు అడిగి తెలుసుకున్నారు.

**పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి**

ఆస్పత్రి పరిసరాలను పరిశీలించిన ప్రత్యేక ప్రతినిధి దేవేందర్ కుమార్ పారిశుద్ధ్య నిర్వహణ, పరిశుభ్రత పరిస్థితులపై ఆరా తీశారు. ఆస్పత్రిలో ఉత్పత్తి అవుతున్న బయో మెడికల్ వ్యర్థాలను ఏ విధంగా సేకరిస్తున్నారు, వేరు చేస్తున్నారు, తరలిస్తున్నారు అనే అంశాలను పరిశీలించారు. రోగులు, వారి సహాయకులకు పరిశుభ్రమైన వాతావరణం కల్పించే అంశంపై వివరాలు తెలుసుకున్నారు.

**రోగులకు అందుతున్న సౌకర్యాలపై ఆరా**

పీహెచ్‌సీకి వచ్చే ప్రజలకు వైద్య సేవలు సక్రమంగా అందుతున్నాయా, రోగులకు అవసరమైన సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయా అనే విషయాలపై అధికారులు, సిబ్బందిని ప్రశ్నించారు. గ్రామీణ ప్రాంత ప్రజలకు ప్రాథమిక స్థాయిలో నాణ్యమైన వైద్య సేవలు అందించడంలో పీహెచ్‌సీల పాత్ర కీలకమని, ప్రజలకు అందుబాటులో ఉండేలా వైద్య సేవలను కొనసాగించాల్సిన అవసరం ఉందనే అంశాలపై పరిశీలన సాగింది. ఈ తనిఖీ సందర్భంగా ఆస్పత్రి నిర్వహణకు సంబంధించిన పలు అంశాలను అధికారులు ప్రత్యేక ప్రతినిధికి వివరించారు. సంబంధిత రికార్డులు, సేవల నిర్వహణ తదితర అంశాలను కూడా పరిశీలించినట్లు తెలిసింది. ఈ తనిఖీలో డీఐఓ డా. రోహిత్, ఓఎస్‌డీ చలపతి, కో-ఆర్డినేటర్ సిద్దేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.





# అనుమతులు లేకుండా మొరం తవ్వకాలు నాలుగు వాహనాలు సీజ్

**అక్రమంగా మొరం, ఇసుక తరలిస్తే కఠిన చర్యలు: ఎస్సై శివకుమార్**

నిజాంసాగర్, సెప్టెంబర్ 30(జనంసాక్షి): మహమ్మద్‌నగర్ మండలం ముగ్దంపూర్ శివారులో ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా మొరం తవ్వకాలు చేపడుతున్న నాలుగు వాహనాలను పోలీసులు సీజ్ చేశారు. మంగళవారం సాయంత్రం అక్రమంగా మొరం తవ్వకాలు జరుగుతున్న సమాచారం అందడంతో ఎస్సై శివకుమార్ ఆధ్వర్యంలో పోలీసులు తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా ఒక టిప్పర్, ఒక ఎటాచ్, రెండు ట్రాక్టర్లను గుర్తించి సీజ్ చేసి మహమ్మద్‌నగర్ పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. సీజ్ చేసిన వాహనాలపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై శివకుమార్ తెలిపారు. అనుమతులు లేకుండా మొరం, ఇసుక తవ్వకాలు చేపట్టడం, అక్రమంగా తరలించడం చట్టవిరుద్ధమని ఎస్సై పేర్కొన్నారు. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ఇలాంటి కార్యకలాపాలకు పాల్పడితే చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అక్రమ మొరం, ఇసుక రవాణాపై నిరంతరం నిఘా కొనసాగిస్తామని తెలిపారు.

# విద్యార్థులకు కెరీర్ గైడెన్స్‌పై అవగాహన

పెద్ద కొడప్గల్ సెప్టెంబర్ 30 (జనంసాక్షి): పెద్ద కొడప్గల్ మండల కేంద్రంలోని పీఎంశ్రీ సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాల, కళాశాలలో బుధవారం కెరియర్ గైడెన్స్ పై అవగాహన కల్పించారు. మోటివేషన్ స్పీకర్ శ్యాం కుమార్ మాట్లాడుతూ... విలువలతో కూడిన జీవితం కోసం విద్యను అభ్యసిస్తే కచ్చితంగా విజయం సాధించవచ్చని సూచించారు. ఒత్తిడితో కాకుండా ప్రణాళికతో చదివి భయంతో కాకుండా నమ్మకంతో పరీక్షలు రాయాలని సూచించారు. లక్ష్యాన్ని నిర్దేశించుకుని ప్రణాళికతో ప్రతిరోజు నేర్చుకొనుటకు కృషి చేస్తే ఫలితం వస్తుందని తెలిపారు. క్రమశిక్షణ, బాధ్యతలను అలవర్చుకోవాలని తెలిపారు. మొబైల్ మన జీవితంలో ఒక పరికరం మాత్రమే అని, మొబైల్ మన మనసును నియంత్రిస్తే సమస్య అవుతుందని అన్నారు. మోటివేషన్ ఒక్కరోజు మాత్రమే పని చేస్తుందని, డిసిప్లిన్ ప్రతిరోజు పనిచేస్తుందని, ప్రతిరోజు క్రమశిక్షణ పాటించాలని సూచించారు. తోటి వారిని తొక్కి ముందుకు వెళ్లడం కాకుండా సామర్థ్యాన్ని పెంచుకొని ముందుకు వెళ్లాలని, పోలికతో కాకుండా పురోగతితో జీవించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైద్యుడు ఉమాకాంత్, ప్రిన్సిపల్ సునీత, వైస్ ప్రిన్సిపాల్ నాగరాణి, అధ్యాపక బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

# కస్తూర్బా బాలికలకు విద్యా సామగ్రి పంపిణీ

**విద్యార్థినుల సంక్షేమం, విద్యాభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట: జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతారావు**



నిజాంసాగర్, సెప్టెంబర్ 30(జనంసాక్షి): గ్రామీణ ప్రాంతాల్లోని బాలికలకు నాణ్యమైన విద్యను అందించడంతో పాటు వారి మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతారావు అన్నారు. నిజాంసాగర్ మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో బుధవారం విద్యార్థినులకు స్టీల్ స్టోరేజ్ బాక్సులు, బ్యాగులు, షూస్, టవల్స్ తదితర సామగ్రిని ఎమ్మెల్యే పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. విద్యార్థినుల సంక్షేమం, విద్యాభివృద్ధికి ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో వివిధ కారణాలతో బాలికలు చదువును మధ్యలోనే నిలిపివేయకుండా, వారికి తిరిగి విద్యను కొనసాగించే అవకాశం కల్పించేందుకు కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాలను ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు.

**ప్రభుత్వ పాఠశాలల్లో ఆధునిక సౌకర్యాలు**

విద్యార్థినులకు మెరుగైన విద్యతో పాటు అవసరమైన మౌలిక వసతులు కల్పించేందుకు ప్రభుత్వం చర్యలు చేపడుతోందని ఎమ్మెల్యే తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలను ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా తీర్చిదిద్దే దిశగా అనేక కార్యక్రమాలు అమలు చేస్తున్నట్లు చెప్పారు. విద్యార్థుల శారీరక, మానసిక అభివృద్ధికి అనుగుణంగా వివిధ సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నామని వివరించారు. కస్తూర్బా పాఠశాలల్లో కంప్యూటర్ విద్యను మరింత ప్రోత్సహించేందుకు ప్రతి తరగతి గదిలో ప్యానెల్ బోర్డులను ఏర్పాటు చేసినట్లు ఎమ్మెల్యే తెలిపారు. విద్యార్థినులకు పాఠ్యపుస్తకాలు, నోట్‌బుక్స్, షూస్‌తో పాటు ఇతర అవసరమైన వస్తువులను అందిస్తున్నామని చెప్పారు. అలాగే విద్యార్థినుల్లో ఆత్మవిశ్వాసం, శారీరక దారుఢ్యం పెంపొందించేందుకు కరాటేతరగతులను కూడా నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.

**విద్యతో పాటు నైపుణ్యాభివృద్ధికి ప్రాధాన్యం**

కస్తూర్బా విద్యాలయాల్లో విద్యార్థినుల సమగ్ర అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తున్నామని ఎమ్మెల్యే అన్నారు. చదువుతో పాటు కుట్టు, అల్లికలు వంటి నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలను నిర్వహించడం ద్వారా విద్యార్థినుల్లో స్వయం ఆధారిత భావనను పెంపొందించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. బాలికలు విద్యలో రాణించి ఉన్నత స్థాయికి ఎదగాలని, ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకుని భవిష్యత్తులో మంచి అవకాశాలను అందిపుచ్చుకోవాలని ఎమ్మెల్యే సూచించారు. ఈ కార్యక్రమంలో కామారెడ్డి జిల్లా డీసీసీ అధ్యక్షులు ఏలే మల్లికార్జున్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ప్రజా పండరి, పాఠశాల ప్రత్యేక అధికారిణి సరోజన, పాఠశాల సిబ్బంది, మండలంలోని వివిధ గ్రామాల సర్పంచులు, కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు, కాంగ్రెస్ నాయకులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# సిరిసిల్ల బహిరంగ సభకు భారీగా తరలిన కాంగ్రెస్ శ్రేణులు

**జుక్కల్ నియోజకవర్గం నుంచి పెద్ద ఎత్తున బయలుదేరిన నాయకులు, కార్యకర్తలు**



నిజాంసాగర్, సెప్టెంబర్ 30: రాజన్న సిరిసిల్లలో బుధవారం నిర్వహించిన భారీ బహిరంగ సభకు జుక్కల్ నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, యువత, మహిళా కాంగ్రెస్ శ్రేణులు పెద్ద ఎత్తున తరలివెళ్లారు. "జుక్కల్ నియోజక వర్గ కాంగ్రెస్ శ్రేణులారా.. సిరిసిల్ల వైపు కదలిరండి" అనే పిలుపుతో నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాల నుంచి పార్టీ శ్రేణులు సభకు బయలుదేరారు. జుక్కల్ నియోజకవర్గ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతారావు, కామారెడ్డి జిల్లా డీసీసీ అధ్యక్షులు ఏలే మల్లికార్జున్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో సిరిసిల్లకు తరలివెళ్లారు. వివిధ మండలాలు, గ్రామాల నుంచి నాయకులు ప్రత్యేక వాహనాల్లో సభకు చేరుకున్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ.. పార్టీ పిలుపు మేరకు నియోజకవర్గం నుంచి భారీగా శ్రేణులు సిరిసిల్ల సభకు తరలివెళ్లాయని తెలిపారు. సభను విజయవంతం చేసేందుకు నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేశారని పేర్కొన్నారు. కార్యక్రమంలో జుక్కల్ నియోజకవర్గానికి చెందిన కాంగ్రెస్ నాయకులు, మండలాల పార్టీ అధ్యక్షులు, ప్రజాప్రతినిధులు, యువజన కాంగ్రెస్, మహిళా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన నిరుద్యోగ కళాకారులు అందరికీ ఉద్యోగాలు కల్పించాలి



**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 30 జనం సాక్షి:**
కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో కళాకారులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని, మేనిఫెస్టోలో చెప్పిన విధంగా అర్హులైన ఉద్యమ కళాకారులకు ఉద్యోగాలు ఇవ్వాలని నిజామాబాద్ ఉద్యమ నిరుద్యోగ కళాకారుల అధ్యక్షుడు చిట్టిబాబు ప్రభుత్వాన్ని కోరారు. బుధవారం హైదరాబాద్ నగరంలోని రవీంద్ర భారతి వద్ద నిర్వహించనున్న శాంతియుత నిరసన కార్యక్రమానికి నిజామాబాద్ కళాకారులు వెళ్లడానికి సిద్ధం కాగా.. ఇంటెలిజెన్స్ ద్వారా సమాచారం అందుకొని పోలీసులు నిజామాబాద్ కళాకారులను ఎక్కడికక్కడే ముందస్తుగా నిర్బంధించారు. హైదరాబాద్ నిరసన కార్యక్రమానికి వెళ్ళవద్దని సూచించారు. అయినప్పటికీ కళాకారుల చిరకాల వాంఛ అయినా ఉద్యోగాలకై తాడోపేడో కొంతమంది కళాకారులు హైదరాబాద్ రవీంద్రభారతి వద్దకు చేరుకున్నారు. ప్రధాన కార్యదర్శి గణేష్, కళాకారుడు గోపాల్ ఒకరోజు ముందుగానే నిరసన కోసం వెళ్లారు.

**ప్రభుత్వం ఉద్యోగాలు ఇచ్చి ఆదుకోవాలి**

**కళాకారుల బతుకులలో వెలుగులు నింపాలి**

తెలంగాణ కోసం గోసి గొంగడి కట్టి ఉన్న పనులను వదిలిపెట్టి, కుటుంబానికి దూరం ఉండి తెలంగాణ వస్తే మా బతుకులు బాగవుతాయని, భవిష్యత్తు బాగుంటుందని, నమ్మి ధూమ్ ధామ్ కార్యక్రమాలు నిర్వహించి, ఊరురా తిరిగి ప్రజల్లో చైతన్యం కల్పించామని, ఇప్పుడు కళాకారుల కుటుంబాలు రోడ్డున పడే పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వం కొంతమందికి మాత్రమే ఉద్యోగాలు ఇచ్చి చేతులు దులుపుకున్నది. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో అర్హులైన కళాకారులందరికీ ఉద్యోగాలు కల్పించి వారిని ఆదుకుంటామని చెప్పారని అన్నారు. వెయ్యి రోజులు గడిచిన ఇప్పటివరకు ఉద్యోగాల ప్రకటన ఇవ్వలేదని ఆవేదన వ్యక్తం చేశారు. నియోజకవర్గ స్థాయిలో ఎమ్మెల్యేలను, మంత్రులను కలిసి విన్నవించిన ఎలాంటి ప్రయోజనం లేకుండా పోయిందన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం అర్హులైన కళాకారులకు ఉద్యోగాలు ఇచ్చి వారి కుటుంబాలను ఆదుకోవాలని కోరుకుంటున్నాము అన్నారు. నిజామాబాద్ జిల్లాలో 200కు పైగా ఉద్యమ నిరుద్యోగ కళాకారులు ఉన్నారని, 25 మందికి మాత్రమే ఉద్యోగాలు కల్పించడం సరికాదన్నారు. నిజామాబాదు నుంచి అర్హులైన



అందరికీ ఉద్యోగాలు ఇవ్వాలని కోరుతున్నామన్నారు.

**నిరసన కార్యక్రమానికి వెళ్లనివ్వకుండా అడ్డుకున్న**

**పోలీసు యంత్రాంగం**

చిట్టి బాబు,కర్క రమేష్, మహేందర్, పొగరీ సంజీవ్, గోదావరి, స్రవంతి, సంతోష్, నరేష్, శ్రీధర్ లతో పాటు నిజామాబాద్ జిల్లా కళాకారులను పోలీసులు ఇంటి వద్దే ముందస్తుగా నిరసన కార్యక్రమానికి వెళ్లకుండా అడ్డుకున్నారు.



## పొన్నం హరీష్ గౌడ్ కుటుంబానికి ఆర్థిక సహాయం

**కమ్మర్పల్లి సెప్టెంబర్ 30 (జనంసాక్షి):**
(కమ్మర్పల్లి) మండలంలోని కోనాపూర్ గ్రామానికి చెందిన గల్ఫ్ దేశంలో గుండెపోటుతో మృతి చెందిన పొన్నం హరీష్ గౌడ్ కుటుంబానికి హెల్పింగ్ హ్యాండ్ ? కోనాపూర్ ఆధ్వర్యంలో బుధవారం రోజున 55,150 ఆర్థిక సహాయాన్ని అందజేశారు. హెల్పింగ్ హ్యాండ్‌ను ఏర్పాటు చేసినప్పటి నుంచి గత ఆరు సంవత్సరాలుగా ఆపదలో ఉన్న కుటుంబాలను ఆదుకుంటూ ఇప్పటివరకు 7 కుటుంబాలకు ఆర్థిక సహాయం అందించినట్లు నిర్వాహకులు తెలిపారు. భవిష్యత్తులో కూడా అవసరమైన కుటుంబాలకు తమ వంతు సహాయాన్ని అందిస్తామని వారు పేర్కొన్నారు. గ్రామంలో నిరుపేదలకు ఆసరాగా నిలుస్తున్న హెల్పింగ్ హ్యాండ్ సభ్యులను గ్రామ ప్రజలు అభినందించారు. ఈ కార్యక్రమం లో అంజయ్య, సంజీవ్, లక్ష్మీనారాయణ, రమేష్,గంగాధర్, రాజు, రాజేష్, ఎల్లయ్య, నాగేశం,రాజ గంగారం తదితరులు పాల్గొన్నారు.

## చలో రవీంద్రభారతి నేపథ్యంలో ముందస్తు నిర్బంధం

### బంటు భూమేష్‌ను అదుపులోకి తీసుకున్న పోలీసులు

**సదాశివనగర్, సెప్టెంబర్ 30 (జనంసాక్షి)**
హైదరాబాద్ లక్డీకాపూల్‌లోని రవీంద్రభారతి ఆడిటోరియం వద్ద తెలంగాణ ఉద్యమ కళాకారుల సంఘం ఆధ్వర్యంలో ప్రతిపాదించిన "చలో రవీంద్రభారతి", వంటా వార్పు కార్యక్రమాల నేపథ్యంలో పోలీసులు ముందస్తు చర్యలు చేపట్టారు. ఇందులో భాగంగా సదాశివనగర్‌కు చెందిన బంటు భూమేష్‌ను పోలీసులు ముందస్తు నిర్బంధంలోకి తీసుకున్నట్లు ఎస్ఐ పుష్పరాజ్ తెలిపారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా ముందస్తు చర్యలు చేపట్టినట్లు తెలిపారు.





## వడ్లంలో పౌర హక్కుల దినోత్సవం

**పెద్ద కొడప్గల్ సెప్టెంబర్ 30 (జనంసాక్షి):**
పెద్ద కొడప్గల్ మండలంలోని వడ్లం గ్రామంలో బుధవారం పౌర హక్కుల దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సీ, ఎస్టీ చట్టాలపై అవగాహన కల్పించారు. సమాజంలో అంటరానితనాన్ని పూర్తిగా రూపుమాపడానికి ప్రతి ఒక్కరూ బాధ్యతగా కృషి చేయాలని అధికారులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ షరీఫ్, రెవెన్యూ, పోలీస్ సిబ్బంది, గ్రామ పాలకవర్గ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.



## రూరల్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం వద్ద రైతుల నిరసన

**నిజామాబాద్/సిరికొండ (జనం సాక్షి ):**
రైతుల హామీల అమలుకు డిమాండ్ చేస్తూ కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో చేపట్టిన పోరాటంలో భాగంగా రైతులు నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే రేకులపల్లి భూపతిరెడ్డి క్యాంప్ కార్యాలయానికి వెళ్లారు. అయితే రైతులను కార్యాలయంలోకి అనుమతించకుండా పోలీసులు అడ్డుకున్నారని కిసాన్ మోర్చా నాయకులు తెలిపారు. దీంతో రైతులు అక్కడే నిరసన చేపట్టి, ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయ గేటు వద్దే వినతిపత్రాన్ని అందజేసి వెనుదిరిగారు. రైతులకు ఇచ్చిన హామీలు, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారెంటీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. రైతుల సమస్యల పరిష్కారం కోసం తమ పోరాటం కొనసాగుతుందని కిసాన్ మోర్చా నాయకులు పేర్కొన్నారు.

# దివ్యాంగ విద్యార్థులకు జిల్లా స్థాయి క్రీడా పోటీలు

**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 30 జనం సాక్షి:**
తెలంగాణ పాఠశాల విద్యాశాఖ మరియు సమగ్ర శిక్ష, నిజామాబాద్ ఆధ్వర్యంలో దివ్యాంగ విద్యార్థుల (అూఔ) జిల్లా స్థాయి క్రీడా పోటీలు బుధవారం నిజామాబాద్ జిల్లా పరిషత్ హై స్కూల్ మానిక్భండార్ పాఠశాల ప్రాంగణంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పలువురు ప్రజా ప్రతినిధులు అధికారులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ, దివ్యాంగ విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికితీయడానికి ఇలాంటి క్రీడా కార్యక్రమాలు ఎంతో దోహదపడతాయని తెలిపారు. క్రీడల ద్వారా విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం, శారీరక దృఢత్వం. సామాజిక నైపుణ్యాలు మరియు పోటీతత్వ స్ఫూర్తి పెంపొందుతాయని పేర్కొన్నారు.ప్రతి దివ్యాంగ విద్యార్థికి సమాన అవకాశాలు కల్పించడం ద్వారా వారిని సమాజంలో మరింత ఆత్మవిశ్వాసంతో ముందుకు తీసుకెళ్లవచ్చని తెలిపారు. విద్యతో పాటు క్రీడలు కూడా విద్యార్థుల సమగ్ర అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు.ఉదయం 10:00 గంటల నుండి సాయంత్రం 4:00 గంటల వరకు నిర్వహించిన ఈ క్రీడా పోటీలలో నిజామాబాద్ జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి మొత్తం 165 మంది అబీలిూఔ విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

**వివిధ క్రీడా పోటీలు**

విద్యార్థుల్లో దాగి ఉన్న క్రీడా ప్రతిభను వెలికితీయడంతో పాటు. వారిలో ఆత్మవిశ్వాసం మరియు పోటీతత్వ స్ఫూర్తిని పెంపొందించే ఉద్దేశంతో వివిధ క్రీడా పోటీలను నిర్వహించారు.మ్యూజికల్ చైర్,100 మీటర్ల పరుగు,ఫ్రాగ్ జంప్,లెమన్ అండ్ స్పూన్,100 మీటర్ల నడకఈ పోటీలలో విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు.15 మంది విద్యార్థులకు బహుమతులు,ఐదు క్రీడా విభాగాలలో ప్రథమ, ద్వితీయ. తృతీయ స్థానాలు సాధించిన మొత్తం 15 మంది విద్యార్థులను ఎంపిక చేసి అభినందించారు.
విజేతలకు ప్రత్యేకంగా మెమెంటోలు అందజేశారు. అదేవిధంగా కార్యక్రమంలో పాల్గొన్న 165 మంది అ.నాఔ విద్యార్థులందరికీ స్పోర్ట్స్ టీ-షర్ట్. క్యాప్. మెడల్ మరియు మెమెంటోలు అందజేశారు. కార్యక్రమానికి హాజరైన విద్యార్థులు మరియు పాల్గొన్న వారికి స్నాక్స్ మరియు భోజనం అందించారు. వివిధ ప్రాంతాల నుండి క్రీడా పోటీలకు హాజరైన అర్హులైన పాల్గొనేవారికి కన్వేయన్స్ అలవెన్స్ (ప్రయాణ భత్యం) కూడా అందజేశారు. ఈ కార్యక్రమానికి సభాధ్యక్షులుగా శ్రీనివాస్ రావు వ్యవహరించారు.విశిష్ట అతిథులుగా కూరగాయల ఉమారాణి జిల్లా మేయర్,మోహన్ కార్పొరేటర్,గౌరవ అతిథిగా అశోక్ జిల్లా విద్యాశాఖ అధికారి నిజామాబాద్,అలాగే మాక్లూర్ మండల విద్యాశాఖ అధికారి సత్యనారాయణ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొని విద్యార్థులను ప్రోత్సహించారు.



## జాతీయ మాస్టర్స్ స్విమ్మింగ్ ఛాంపియన్‌షిప్‌లో..

### సింగరేణి ఉద్యోగికి కాంస్య పతకం..



**గోదావరిఖని, జనంసాక్షి :** సింగరేణి రామగుండం ఏరియా-1 జీడీకే.1,3వ ఇంక్లయిన్‌లోని ఆర్‌జీ-1 ఆర్‌డిఎం విభాగంలో జనరల్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహిస్తున్న రాపర్తి ప్రశాంత్ సెప్టెంబర్ 12,13,14వ తేదీలలో హర్యానాలో జరిగిన 22వ జాతీయ మాస్టర్స్ స్విమ్మింగ్ ఛాంపియన్‌షిప్-2026లో పాల్గొని ఇండివిడ్యువల్ మెడ్లీ, ఫ్రీస్టయిల్ విభాగంలో కాంస్య పతకం సాధించారు.అలాగే, ఆయన అక్టోబర్ 2 నుంచి 10 వరకు బెంగళూరులో జరగనున్న 2వ ఆసియన్ మాస్టర్స్ స్విమ్మింగ్ ఛాంపియన్‌షిప్లో పాల్గొనేందుకు అర్హత సాధించారు. స్విమ్మింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో నిర్వహించనున్న ఈ అంతర్జాతీయ స్థాయి పోటీలకు ఆయన ఎంపిక కావడం విశేషం.ఆయనకు కోచ్‌గా టి.కృష్ణమూర్తి వ్యవహరిస్తున్నారు.ఈ సందర్భంగా రామగుండం ఏరియా-1 జనరల్ మేనేజర్ డి.లలిత్‌కుమార్ జీఎం కార్యాలయంలో రాపర్తి ప్రశాంత్‌ను అభినందించారు. జాతీయ స్థాయిలో కాంస్య పతకం సాధించి,అంతర్జాతీయ స్థాయి పోటీలకు అర్హత సాధించడం పట్ల అభినందనలు తెలిపారు. ఆసియన్ మాస్టర్స్ స్విమ్మింగ్ ఛాంపియన్‌షిప్‌లో కూడా మంచి ప్రతిభ కనబరచాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో పర్సనల్ మేనేజర్ రెడ్డిమల్ల తిరుపతి, ఏఐటీయూసీ నాయకులు రంగు శ్రీను, అధికారులు నాగుల వేణు,హనుమంతరావు,పర్యావరణ అధికారి వేణు,సెక్యూరిటీ అధికారి మురళీమోహన్, స్విమ్మింగ్ కోచ్ టి.కృష్ణమూర్తి,స్పోర్ట్స్ కో-ఆర్డినేటర్ రాజయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ర్యాపిడ్ గ్రావిటి ఫిల్టర్ బెడ్ పనులపై వివరణ..

గోదావరిఖని, జనంసాక్షి : సింగరేణి ఆర్‌జీ-1 పరిధిలోని గంగానగర్ సమీపంలో ర్యాపిడ్ గ్రావిటి ఫిల్టర్ బెడ్ కార్మిక కుటుంబాలకు తాగునీటి సరఫరా కొరకు చేపట్టిన పనులపై ఇటీవల పత్రికలో వచ్చిన వార్తకు ఆర్‌జీ-1 సింగరేణి యాజమాన్యం వివరణ ఇచ్చింది.ఈ సందర్భంగా ఆర్‌జీ-1 జీఎం మాట్లాడుతూ ఫిల్టర్ బెడ్ నిర్మాణానికి సంబంధించిన పనులు ప్రస్తుతం కొనసాగుతున్నాయని, పనుల పురోగతిని సంబంధిత అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నారని, తాగునీటి సరఫరా వ్యవస్థకు సంబంధించిన మిగిలిన పనులను సమన్వయంతో త్వరితగతిన పూర్తి చేసి, మెరుగైన తాగునీటి సౌకర్యం అందిస్తామని అని తెలిపారు.అలాగే నిర్మాణ పనుల్లో ఎదురయ్యే సాంకేతిక, పరిపాలనా అంశాలను వెంటనే పరిష్కరిస్తూ పనులను వేగవంతం చేయాలని జీఎం సంబంధిత సివిల్, విభాగాల అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.

## సింగరేణిని అప్పుల ఊబిలోకి నెట్టేశారు



బీజేపీ నాయకులు లక్ష్మీనగర్ మండల అధ్యక్షురాలు ఊరగొండ అపర్ణ, 8 ఇంక్లైన్ కాలనీ మండల అధ్యక్షుడు ఆకుల శశికుమార్, అంతర్గాం మండల అధ్యక్షులు బోడకుంటి సుభాష్, పాలకుర్తి మండల అధ్యక్షులు మెరుగు నరేష్‌గౌడ్, జిల్లా మహిళా మోర్చా జెనరల్ సెక్రెటరీ సులువ పద్మ, జిల్లా మహిళా ఉపాధ్యక్షురాలు వెల్తూరి సరిత, జిల్లా లేబర్ సెల్ కో-కన్వీనర్ ఎల్తూరీ రాజయ్య, కొట్టె నరేష్,జక్కుల పద్మ,జక్కుల ప్రవీణ్,శీలారపు కళ్యాణ్, బియ్యాల మహేందర్, పాకాల నరసింహారెడ్డి,రాజేందర్,మీస వికాస్, గంగరాజు, తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల కమిషన్‌పై కాంగ్రెస్ అనుచిత వ్యాఖ్యలు సరికావు..

### - బీజేపీ రాష్ట్ర నాయకురాలు సోమారపు లావణ్య-అరుణ్‌కుమార్..



**గోదావరిఖని, జనంసాక్షి :** కాంగ్రెస్ నాయకులు సర్ ప్రక్రియను దూషిస్తూ..ఎన్నికల కమిషన్‌పై అనుచిత వ్యాఖ్యలు చేయడం, జ్ఞానేష్‌కుమార్ దిష్టిబొమ్మను దహనం చేయడం లాంటి చర్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని భారతీయ జనతా పార్టీ నాయకురాలు, వన్ నేషన్ వన్ ఎలక్షన్ జోన్-1 ఇన్‌చార్జ్ సోమారపు లావణ్య తెలిపారు. ఎన్నికల్లో ఓడిపోగానే ఈవీఎంలు అంటారు..లేదంటే ఎస్ఐఆర్ పేరుతో ఎన్నికల సంఘంపై నిందలు వేస్తారని ఇదే కాంగ్రెస్, ఇండియా కూటమి నైజం అని సంధ్యారాణి పేర్కొన్నారు.ప్రపంచమంతా దేశ ఎన్నికల వ్యవస్థను, అతిపెద్ద ప్రజాస్వామ్య ప్రక్రియను చూసి ఆశ్చర్యపోతుంటే, కాంగ్రెస్ మాత్రం లేనిపోని అబద్దాలు ప్రచారం చేస్తూ దేశ ప్రతిష్టను దిగజార్చే ప్రయత్నం చేస్తోందని తెలిపారు.గతంలో తమ పార్టీ నేతలే ఓటర్ల జాబితాల సవరణ గురించి మాట్లాడిన సంగతులు కాంగ్రెస్ మర్చిపోయిందా? కేరళలో ఎస్ఐఆర్ పారదర్శకంగా జరగడం వల్లే తాము గెలిచామని, వారి పార్టీ నాయకులే స్వయంగా చెప్పారన్నారు.ఎస్ఐఆర్‌పై దేశవ్యాప్తంగా తప్పుడు సంకేతాలు పంపడం వారి ద్వంద్వ నీతి కాదా? ఎన్నికల సంఘంలో ఎలాంటి అంతర్గత విభేదాలు లేవని,దొంగ ఓట్లను ఏరివేసి పారదర్శకమైన వ్యవస్థను అందించడమే ఈసీ లక్ష్యమని ఆమె పేర్కొన్నారు.అర్హులైన ఏ ఒక్క నిజమైన ఓటరు హక్కుకు భంగం కలగదన్నారు.ఇప్పటికైనా కాంగ్రెస్ పార్టీ రాజ్యాంగబద్ధమైన వ్యవస్థలను బద్నాం చేయడం మానుకోవాలని,కాంగ్రెస్ పార్టీ చేసిన నిరసన కార్యక్రమాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాని బిజెపి రాష్ట్ర నాయకురాలు సోమారపు లావణ్య-అరుణ్‌కుమార్ తెలిపారు.

## టీబీజీకేఎస్‌లో భారీగా చేరిన జీడీకే.2వ గని యువ కార్మికులు..

### - గుర్తింపు..ప్రాతినిధ్య సంఘాల వైఖరిని ఖండించండి.. - టీబీజీకేస్ అధ్యక్షులు మిర్యాల రాజిరెడ్డి..



**గోదావరిఖని, జనంసాక్షి :** ఎర్రజెండా అని చెప్పుకుంటున్న గుర్తింపు సంఘం కార్మికులను మోసం చేస్తూ రెండున్నర సంవత్సరాలుగా కార్మికులకు సంబంధించిన అనేక హక్కులను కాల రాసిందని టీబీజీకేఎస్ అధ్యక్షులు మిర్యాల రాజిరెడ్డి పేర్కొన్నారు.1998లో జాతీయ సంఘాల ఒప్పందంతో రద్దు అయిన డిపెండెంట్ ఉద్యోగాలను బిఆర్ఎస్-టిబిజికెస్ హయాంలో కారుణ్య నియామకాల ద్వారా 13,500 మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించామని ఆయన పేర్కొన్నారు.బుధవారం జీడీకే.2వ గని యువ కార్మికులు టీబీజీకేఎస్‌లో చేరిన సందర్భంగా వారినుద్దేశించి రాజిరెడ్డి మాట్లాడారు.ఇప్పుడున్న గుర్తింపు.. ప్రాతినిధ్య సంఘాలు వారసత్వ హక్కును తాకట్టు పెట్టాయని విమర్శించారు.మెడికల్ బోర్డు కోసం మంది 2500 మంది వేచి చూస్తున్నారని,కనీసం వారిని పట్టించుకునే వారే లేరని, 120 మంది బోర్డు కొలత కేవలం 15 మంది మాత్రమే అన్‌ఫిట్ అయ్యారని,గతంలో నెలకు మూడు బోర్డులు పెట్టించి 100శాతం అన్‌ఫిట్ చేపిస్తామని అన్న సంఘాలు ఇప్పుడు మాట్లాడటం లేదని పేర్కొన్నారు. మైనింగ్ స్టాఫ్ సోదరులకు సూటబుల్ జాబ్ అని అగ్రిమెంట్ చేసుకున్నామని చెప్పిన సంఘం తెల్లారే మైనింగ్ సోదరులను సర్ఫేస్ జనరల్ అసిస్టెంట్‌గా ఇచ్చినా కాని పట్టించుకోవడం లేదన్నారు.గొప్పలు చెబుతున్న సంఘాలు కనీసం కార్మికులకు కావాల్సిన సేఫ్టీ పరికరాలు పనిముట్లు డ్రిల్ బిట్లు కీలలు లేకున్న పట్టించుకోవడం లేదని పేర్కొన్నారు. ఖాళీగా ఉన్న వేకెన్సీలను ఇంటర్నల్ ఎగ్జామ్ లతో నింపాలని రెండు నెలల్లో పూర్తి చేస్తామన్న క్లరికల్ ఎగ్జామ్ ఏమైందని ప్రశ్నించారు. సీనియర్ వైస్ ప్రెసిడెంట్ నూనె కొమురయ్య, అధికార ప్రతినిధి పర్లపెల్లి రవి మాట్లాడుతూ గుర్తింపు సంఘం నాయకులు గత ఎన్నికల్లో టీబీజీకేస్ పోటీ చేయడం లేదని తెలిసి మా మద్దతు కోసం ఏఐటీయూసీ నాయకులందరూ తమ ఇండ్ల చుట్టు తిరిగారని అది మర్చిపోవద్దు అని అన్నారు.గతంలో టీబీజీకేస్ సమయంలో ఉద్యోగాలు ఇస్తే ఉన్న గుర్తింపు సంఘం హయాంలో కార్మికులకు డిస్మిస్లు చార్జిషీట్లు ఇస్తున్నారని పేర్కొన్నారు.ఈ సందర్భంగా 50 మంది యువ కార్మికులు తెలంగాణ బొగ్గుగని కార్మిక సంఘంలో చేరారు.పిట్ కార్యదర్శి ఉప్పులేటి తిరుపతి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో టీబీజీకేస్ కోశాధికారి చెల్పూరి సతీష్,కేంద్ర నాయకులు పోలాడి శ్రీనివాసరావు,ప్రవీణ్‌కుమార్, పాశం శ్రీనివాస్‌రెడ్డి, దూటశేషగిరి, మీస రాజు, దేవేందర్, పర్లపల్లి అభిషేక్, వాసర్ల జోసెఫ్, పులిపాక శంకర్, అప్సర్ పాష, నూతి రాజ్‌కుమార్, నరేష్‌పటేల్, ప్రసాద్‌కుమార్,మాధు, టిప్పు సుల్తాన్, సుకుమార్, జస్వంత్, మహేష్, రమణ, ప్రవీణ్, సమ్మయ్య, శశికుమార్, ప్రవీణ్‌రావు, బీమా అర్జున్‌రెడ్డి, కాటన్ సురేష్, అధిక సంఖ్యలో టీబీజికెస్ శ్రేణులు కార్యకర్తలు, కార్మికులు పాల్గొన్నారు.

## కుల, మత రాజకీయాలకు వ్యతిరేకంగా పోరాడుదాం..

### - మహాత్మా జ్యోతిరావు పూలే ఆశయాలను కొనసాగిద్దాం..

### - మాస్ లైన్ ప్రజాపంథా నాయకుడు జూపాక శ్రీనివాస్..



గోదావరిఖని, జనంసాక్షి : మహాత్మా జ్యోతిరావు పూలే స్థాపించిన సత్యశోధక సమాజ్ 153వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా సీపీఐ(ఎంఎల్) మాస్ లైన్ ప్రజాపంథా కరీంనగర్ ఉమ్మడి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో బుధవారం స్థానిక ఎన్టీపీసీ పార్టీ కార్యాలయం వద్ద కుల నిర్మూలన సభ నిర్వహించారు.ఈ సభకు గుమ్మడి వెంకన్న అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన సీపీఐ(ఎంఎల్) మాస్ లైన్ (ప్రజాపంథా కరీంనగర్ ఉమ్మడి జిల్లా కార్యదర్శి జూపాక శ్రీనివాస్ మాట్లాడుతూ మహాత్మా జ్యోతిరావు పూలే కుల వివక్ష, అంటరానితనం, మహిళలపై వివక్షకు వ్యతిరేకంగా తన జీవితాంతం పోరాడారని తెలిపారు. సమాజంలో కుల,మత భేదాలు లేని సమానత్వం, సామాజిక న్యాయం స్థాపించడమే ఆయన ఆశయమని పేర్కొన్నారు.1873 సెప్టెంబర్ 24న సత్యశోధక సమాజ్‌ను స్థాపించి, కుల వ్యవస్థకు వ్యతిరేకంగా సామాజిక ఉద్యమానికి పునాది వేశారని గుర్తు చేశారు.నేటి రాజకీయాల్లో కులం, మతం పేరుతో ప్రజల మధ్య విభజనలు సృష్టించడం ప్రజాస్వామ్యానికి, సామాజిక ఐక్యతకు విఘాతమని శ్రీనివాస్ అన్నారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం హిందూ, ముస్లింల మధ్య మతపరమైన విభేదాలను రాజకీయ ప్రయోజనాల కోసం ఉపయోగిస్తోందని విమర్శించారు. దళితులు, మైనారిటీలపై వివక్ష, దాడులు జరగకుండా ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ప్రజల అసలు సమస్యలైన నిరుద్యోగం,పేదరికం, విద్య, వైద్యం, ధరల పెరుగుదల వంటి అంశాల నుంచి ప్రజల దృష్టిని మళ్లించేందుకు మత రాజకీయాలు ఉపయోగపడుతున్నాయని ఆయన ఆరోపించారు. కుల, మతాల పేరుతో ప్రజలను విడదీసే రాజకీయాలను వ్యతిరేకిస్తూ, కుల నిర్మూలన కోసం ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని పిలుపునిచ్చారు.అనంతరం కులాంతర వివాహం చేసుకున్న జంటలను సన్మానించడం జరిగింది.ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా నాయకులు గొల్లపల్లి చంద్రయ్య,ఆడెపు శంకర్,గొల్లపల్లి చంద్రయ్య, మార్త రామయ్య, ఈసంపల్లి రాజేందర్, పుల్లూరి నాగభూషణం, ఈసుగాల రాజేశ్వరరావు, కల్వల రాయమల్లు, మార్త రాధక్కలక్ష్మీ, స్వరూప,నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### సింగరేణి లాభాలు ప్రకటించకుండా..

#### - కేంద్ర..రాష్ట్ర ప్రభుత్వాలకు డివిడెంట్లు ప్రకటించటమా: సీఐటీయూ..

గోదావరిఖని, జనంసాక్షి : సింగరేణి షేర్ హోల్డర్స్ వార్షిక సర్వసభ్య సమావేశంలో 2025-26కు సంబంధించిన సింగరేణి వార్షిక లాభాలు ప్రకటించకుండా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలకు ఇవ్వాల్సిన వారి వాటాపై ఎనిమిది శాతం డివిడెంట్లు ప్రకటించడాన్ని సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) రాష్ట్ర అధ్యక్షులు మంద నరసింహారావు తీవ్రంగా ఆక్షేపించారు.రాష్ట్ర ప్రభుత్వం గానీ సింగరేణి యాజమాన్యం గాని కంపెనీకి సంబంధించిన లెక్కలు ఆడిట్ పూర్తి అయినా..ఇప్పటి వరకు తెలపకుండా అలాగే మూడో తారీకు జరిగే దీపావళి బోనస్ చర్చల ముందు సింగరేణిలో లాభాలు ప్రకటించకుండానే లాభాలలోని కార్మికులకు చెల్లించాల్సిన లాభాలపై బోనస్ను ప్రకటించకుండా ఆలస్యం చేయటం శోచనీయమని ఆయన పేర్కొన్నారు.మరోవైపు కోల్ ఇండియాలో డీపీ సర్క్యులర్ వచ్చిన సింగరేణిలో డీపీకు సంబంధించిన సర్క్యులర్ ఇప్పటివరకు ఇవ్వకపోవడం చూస్తుంటే అధికారులు ఎంత బాధ్యతారహితంగా కనబడుతుందని పేర్కొన్నారు.కార్మికులను చిన్న తప్పిదాలకే బాధ్యులను చేసే లెటర్లు ఇచ్చే అధికారులు, కార్మికుల వేతనాలకు సంబంధించిన డీపీ విషయంలో ఎందుకు ఇలా చేస్తున్నారని ఆయన విమర్శించారు.

# రూ.38 లక్షల కమిషన్‌పై రైతుల నిలదీత

## సొసైటీ మహాజన సభలో వాడివేడి చర్చ.. ప్రత్యక్ష ఎన్నికలు, యూరియా యాప్ రద్దుపై డిమాండ్లు

**సిరికొండ సెప్టెంబర్ 30(జనం సాక్షి ) :**
సిరికొండ ప్రాథమిక సహకార సంఘం మహాజన సభలో రూ.38 లక్షల కమిషన్ నిలిపివేత అంశం తీవ్ర చర్చకు దారితీసింది. పౌరసరఫరాల శాఖ నుంచి సొసైటీకి రావాల్సిన కమిషన్ నిలిచిపోవడానికి కారణాలేమిటని రైతులు చైర్మన్ గంగాధర్, సీఈఓ గిరిరాజ్‌ను ప్రశ్నించారు. కమిషన్ రికవరీకి సంబంధించిన పూర్తి లెక్కలు, అధికారుల నిర్ణయాలు, బాధ్యత నిర్ధారణ వివరాలను సభ ముందుంచాలని డిమాండ్ చేశారు.సభ జమా?ఖర్చుల వివరాల చర్చతో ప్రారంభమైనప్పటికీ, రూ.38 లక్షల కమిషన్ అంశం ప్రస్తావనకు రావడంతో రైతులు వరుసగా ప్రశ్నలు సంధించారు. సొసైటీకి ప్రధాన ఆదాయ వనరుగా ఉన్న కమిషన్ నిలిచిపోవడంతో సంఘం ఆర్థిక పరిస్థితిపై ప్రభావం పడే అవకాశం ఉందని రైతులు పేర్కొన్నారు. రికవరీ నిర్ణయం తీసుకున్నట్లయితే దానికి సంబంధించిన ఆధారాలు, లెక్కలు, బాధ్యత నిర్ధారణ వివరాలను స్పష్టంగా వెల్లడించాలని కోరారు.

**బోనస్ వ్యవహారంపై భిన్నాభిప్రాయాలు**
దొడ్డు వడ్లను సన్న వడ్లుగా చూపించి బోనస్ పొందిన వ్యవహారంపై సీఈఓ గిరిరాజ్ మాట్లాడుతూ విచారణ జరిగిందని, అవకతవకలు జరిగినట్లు విచారణలో తేలలేదని తెలియజేశారు.అయితే వైస్ చైర్మన్ సాయిరి నర్సయ్య ఇందుకు భిన్నంగా స్పందించారు. రైస్‌మిల్లర్లు, ఎంక్వయిరీ అధికారులు కుమ్మక్కై సొసైటీ పరిధిలో ఎలాంటి ఫ్రాడ్ జరగలేదని తీర్మానించారని ఆయన ఆరోపించారు. దొడ్డు వడ్లకు సన్న వడ్ల బోనస్ చెల్లింపులో అవకతవకలు జరిగిన విషయం వాస్తవమేనని ఆయన పేర్కొన్నారు. సొసైటీ పరిధిలోని కొనుగోలు కేంద్రాల డైరెక్టర్లు, సెంటర్ ఇన్‌చార్జిలు, ట్యాబ్ ఆపరేటర్ల నుంచి నిబంధనలకు అనుగుణంగా వ్యవహరిస్తామని బాండ్ పేపర్లపై హామీలు తీసుకున్నామని తెలిపారు.
అయితే తప్పిదం జరిగినట్లు తెలిసినప్పటికీ బాధ్యులపై చర్యలు తీసుకోకపోవడం, అదే రైస్ మిల్లులకు మళ్లీ ధాన్యం కేటాయించడం వంటి అంశాలపై రైతులు అనుమానాలు వ్యక్తం చేశారు. బాధ్యులపై చర్యల విషయంలో స్పష్టత ఇవ్వాలని రైతులు డిమాండ్ చేశారు.

**రూ.38 లక్షల లెక్కలపై రైతుల ప్రశ్నలు**
రూ.38 లక్షల కమిషన్ విషయాన్ని రైతులు పదేపదే ప్రస్తావించడంతో సభలో కొంతసేపు వాడివేడి వాతావరణం నెలకొంది. "రూ.38 లక్షలు ఎలా లెక్కించారు? ఎవరి బాధ్యతగా నిర్ధారించారు? సొసైటీకి రావాల్సిన కమిషన్ నుంచే ఎందుకు రికవరీ చేస్తున్నారు?" అనే ప్రశ్నలపై స్పష్టత ఇవ్వాలని రైతులు కోరారు. కమిషన్ నిలిపివేతకు సంబంధించిన పూర్తి లెక్కలు, అధికారుల ఉత్తర్వులు, రికవరీకి ఆధారాలను వెల్లడించాలని డిమాండ్ చేశారు.

**మైలారం కొనుగోలు కేంద్రం నిలిపివేతపై అభ్యంతరం**
సొసైటీ పరిధిలోని మైలారం కొనుగోలు కేంద్రం నిలిపివేత అంశంపైనా రైతులు అభ్యంతరం వ్యక్తం చేశారు. ఒక కొనుగోలు కేంద్రంలో తప్పిదం జరిగిందని భావిస్తే, దానికి బాధ్యులైన వ్యక్తులపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాల్సి ఉండగా, మొత్తం గ్రామ రైతులకు ఇబ్బంది కలిగేలా కొనుగోలు కేంద్రాన్ని నిలిపివేయడం సమంజసం కాదని వారు పేర్కొన్నారు.
ఈ అంశంపై మైలారం రైతులు సొసైటీ చైర్మన్ గంగాధర్‌తో వాగ్వాదానికి దిగారు. కొనుగోలు కేంద్రం నిలిపివేయడంతో పంటను విక్రయించేందుకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని, బాధ్యతను వ్యక్తుల స్థాయిలో నిర్ధారించి రైతులకు నష్టం కలగకుండా చర్యలు తీసుకోవాలని కోరారు.

**ప్రత్యక్ష ఎన్నికలకు తీర్మానం చేయాలని డిమాండ్**
సొసైటీ పాలకవర్గ ఎన్నికల విధానంపైనా రైతులు కీలక డిమాండ్ చేశారు. నామినేటెడ్ డైరెక్టర్లు, చైర్మన్ విధానానికి బదులుగా రైతుల ప్రత్యక్ష ఓటింగ్ ద్వారా డైరెక్టర్లు, చైర్మన్‌ను ఎన్నుకునే విధానం అమలు చేయాలని కోరారు. రైతుల తరఫున భూషణ్‌రెడ్డి ఈ అంశంపై తీర్మానం ప్రతిపాదించాలని కోరినట్లు తెలిపారు. సొసైటీ పాలకవర్గ ఎంపికలో రైతులకు ప్రత్యక్ష భాగస్వామ్యం కల్పించాలని డిమాండ్ చేశారు.

**యూరియా యాప్ రద్దు చేసి పాత పద్ధతిలోనే కొనసాగించాలని డిమాండ్**
యూరియా పంపిణీకి సంబంధించిన యాప్ సక్రమంగా పనిచేయడం లేదని రైతులు సభ దృష్టికి తీసుకొచ్చారు. యాప్ ప్రక్రియలో ఎదురవుతున్న సాంకేతిక సమస్యలతో చిన్న, సన్నకారు రైతులు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. యూరియా కోసం రైతులు అనవసరంగా ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి లేకుండా యాప్ విధానాన్ని రద్దు చేసి, గతంలో కొనసాగిన పద్ధతిలోనే యూరియా పంపిణీ చేపట్టేలా తీర్మానం చేయాలని రైతులు కోరారు.
రూ.38 లక్షల కమిషన్ వ్యవహారం, దొడ్డు?సన్న వడ్ల బోనస్ అంశం, మైలారం కొనుగోలు కేంద్రం నిలిపివేత, సొసైటీకి ప్రత్యక్ష ఎన్నికలు, యూరియా యాప్ రద్దు వంటి అంశాలపై రైతులు లేవనెత్తిన ప్రశ్నలకు స్పష్టత ఇవ్వాలని, సమస్యలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించాలని మహాజన సభలో డిమాండ్ చేశారు.







# రైతు హామీల అమలుకు కిసాన్ మోర్చా పోరుబాట

## బోధన్ నుంచి జగిత్యాల వరకు సైకిల్ యాత్ర.. అదనపు కలెక్టర్‌కు వినతిపత్రం



**సిరికొండ సెప్టెంబర్ 30(జనం సాక్షి):**
భారతీయ జనతా పార్టీ కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో బోధన్ నుంచి జగిత్యాల వరకు చేపట్టిన సైకిల్ యాత్ర మూడో రోజుకు చేరుకుంది. యాత్రలో భాగంగా నిజామాబాద్ అర్బన్, రూరల్ నియోజకవర్గాల పరిధిలోని పలు మండలాలు, గ్రామాల్లో పర్యటిస్తూ రైతుల సమస్యలను తెలుసుకుంటూ ముందుకు సాగుతున్నట్లు కిసాన్ మోర్చా నాయకులు తెలిపారు.సుమారు 33 మండలాలు, 180 గ్రామాల మీదుగా కొనసాగుతున్న సైకిల్ యాత్రలో భాగంగా బుధవారం ఇందూరు కలెక్టరేట్‌కు చేరుకున్న కిసాన్ మోర్చా నాయకులు, రైతులు, కార్పొరేటర్లు కలిసి అదనపు కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరుతూ వినతిపత్రం నవంర్పించినట్ల తెలిపారు.2023 ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ రైతులకు పలు హామీలు ఇచ్చిందని, వాటిలో కొన్ని ఇంకా అమలుకు నోచుకోలేదని కిసాన్ మోర్చా నాయకులు ఆరోపించారు. రైతులకు ఇచ్చిన హామీలను ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు.కిసాన్ మోర్చా ఇందూర్ జిల్లా అధ్యక్షుడు పాట్కూరి తిరుపతిరెడ్డి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో పార్టీ నాయకులు మాట్లాడుతూ.. రైతుల సమస్యల పరిష్కారం కోసం ప్రజాస్వామ్య పద్ధతిలో ఉద్యమాలను కొనసాగిస్తామని తెలిపారు. హామీల అమలు జరిగే వరకు రాష్ట్రవ్యాప్తంగా కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో నిరసనలు, ఆందోళనలు చేపడతామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీ ధర్మపురి అరవింద్, జిల్లా అధ్యక్షుడు దినేష్ కులాచారి, అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ సూచనల మేరకు కిసాన్ మోర్చా నాయకులు, రైతులు, కార్పొరేటర్లు పాల్గొన్నారు. రైతుల సమస్యల పరిష్కారం కోసం తమ పోరాటం కొనసాగుతుందని నాయకులు పేర్కొన్నారు.





### జొన్నల కొనుగోళ్ల పరిమితి ఎకరానికి

# 20 క్వింటాళ్లకు పెంచాలి

## యూరియా యాప్ ఎత్తివేయాలి..

## రుణమాఫీ కాని రైతులకు వెంటనే మాఫీ చేయాలి

## మహాజనసభలో తీర్మానం

**సదాశివనగర్, సెప్టెంబర్ 30 (జనంసాక్షి)**
సదాశివనగర్ మండల కేంద్రంలోని రైతు వేదికలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో మహాజన సభను సొసైటీ చైర్మన్ వర్కల కమలాకర్ రావు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా సీఈఓ విగ్నేష్ గౌడ్ సొసైటీకి సంబంధించిన జమా ఖర్చులు, ఆదాయ వ్యయాలను రైతులకు చదివి వినిపించారు.మహాజన సభలో రైతుల సమస్యలు, వ్యవసాయ రంగానికి సంబంధించిన పలు అంశాలపై చర్చించి కీలక తీర్మానాలు చేశారు. ముఖ్యంగా రైతులు పండించిన వరి ధాన్యం, మొక్కజొన్న పంటలకు కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి పూర్తి స్థాయిలో కొనుగోళ్లు చేపట్టాలని డిమాండ్ చేసారు. గతంలో జొన్నలను ఎకరానికి 10 క్వింటాళ్ల వరకు మాత్రమే కొనుగోలు చేసిన నేపథ్యంలో, ప్రస్తుతం రైతుల అవసరాలను దృష్టిలో ఉంచుకుని ఎకరానికి 20 క్వింటాళ్ల జొన్నలను కొనుగోలు చేయాలని తీర్మానించారు. అలాగే రైతులకు ఇబ్బందులు కలిగిస్తున్న యూరియా యాప్ విధానాన్ని ఎత్తివేయాలని, రుణమాఫీ ఇంకా అందని అర్హులైన రైతులకు వెంటనే రుణమాఫీ అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానం చేశారు. రైతులు సహకార సంఘాల ద్వారా ఏర్పాటు చేస్తున్న ఎఫ్‌పీఓలో సభ్యత్వం తీసుకుని సంఘటితంగా వ్యవసాయ అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు.రైతుల ప్రయోజనాలను కాపాడేలా సహకార సంఘాలు మరింత చురుకుగా పనిచేయాలని మహాజన సభలో పలువురు రైతులు అభిప్రాయపడ్డారు. రైతుల సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సొసైటీ డైరెక్టర్ లు, సిబ్బంది రైతులు తదితరులు పాల్గొన్నారు.